
ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్


బుధవారం 2 ఆగస్టు 2017

10న పోచంపాడ్‌కు.. సీఎం కేసీఆర్ రాక

7

- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం, కాలువల ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- ప్రాజెక్టు వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు
- నేడు జిల్లాకు రానున్న మంత్రి హరీష్‌రావు
- జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

ఈ నెల 10న ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు రానున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి, కాలువల ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం పర్యటనను మంగళవారం హైదరాబాద్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. అంతేకాకుండా ఆయన బుధవారం జిల్లాకు రానున్నారు. సంబంధిత శాఖ అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికుల సమ్మెబాట

2లో

- డిమాండ్ల సాధన కోసం ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కార్మికుల పోరాటం
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 150మంది కార్మికులు
- కార్మికుల సమ్మెతో రైతులకు తిప్పలే..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేసే కార్మికులు సమ్మె బాట పట్టారు. సుమారు 150 మంది కాంట్రాక్టు కార్మికులు ఏళ్ల తరబడి నెలకొన్న తమ సమస్యల పరిష్కారం కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌కోలోని పలు విభాగాల సిబ్బందిని రెగ్యూలర్ చేయడంతో తమకు కూడా అవకాశమివ్వాలని వారు కోరుతున్నారు. అయితే, కార్మికుల సమ్మెతో రైతులకు ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు.



బోధన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రం

అయోమయంలో జేడీఏ భవితవ్యం


- ఎటూ తేలని జేడీఏ ఎల్లన్న సరెండర్ వ్యవహారం
- గత శనివారమే సరెండర్ చేసిన కలెక్టర్
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంకా రాని ఉత్తర్వులు
- ఆందోళనలో వ్యవసాయ శాఖ సిబ్బంది -3

జాడలేని వాన!

- జిల్లాలో సగటు వర్షపాతం కరువు
- ఆశించిన స్థాయిలో కురవని వర్షాలు
- వేసిన పంటలు ఎండుతున్న వైనం
- నెర్రెలుబారిన పంట పొలాలు
- తీవ్ర ఆందోళనలో జిల్లా అన్నదాతలు
- వరుణుడి కరుణ కోసం ఎదురుచూపు

వివరాలు 7లో

కురవని వర్షాలు.. అడుగంటిన భూగర్భజలాలు.. వెరసి జిల్లా రైతాంగం కళ్లల్లో నీళ్లు తెప్పిస్తున్నాయి. ఈ యేడు వర్షాకాలం మొదలైనప్పటి నుంచి ఒక్క భారీ వర్షం కూడా కురవకపోవడంతో వరుణుడిపై ఆశతో వేసిన పొలాలు నెర్రెలు బారుతున్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లు లేక బీళ్లు ఎడారిగా మారుతున్నాయి. మరోవైపు ఉష్ణోగ్రతలు సైతం పెరగడంతో వర్షాకాలంలోనే ఎండాకాలాన్ని తలపిస్తోంది. నీటి వినియోగం భారీగా పెరిగి భూగర్భ జలాలు కూడా పాతాళానికి చేరుతున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు సగటు వర్షపాతం నమోదు కాలేదంటే సాగు భవితవ్యాన్ని అంచనా వేసుకోవచ్చు. ఈ క్రమంలో వర్షాలమీద ఆశతో పంటలు వేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేసిన పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరి జిల్లా రైతాంగంపై వరుణుడు ఎప్పుడు కరుణ చూపిస్తాడో వేచి చూడాల్సిందే..!



నగర శివారులో వరి పంట ఎండుతోందిలా..

ఇంటర్వ్యూ INTERVIEW

రూ.4కోట్ల 30లక్షల వ్యయంతో చేప పిల్లల ఉత్పత్తి సామర్థ్యం పెంపు

రాజనర్సయ్య, ఎఫ్‌డీవో, జాతీయ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం, పోచంపాడ్



చేపలపెంపకం, వేట జీవనాధారంగానున్న మత్స్య కారులకు ప్రభుత్వం ఎన్‌సీడీసీ (జాతీయ సహకార అభివృద్ధి సంస్థ) ద్వారా రూ.38 కోట్లు కేటాయించిందని, తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల ఉపాధికి భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతోందని, జిల్లాలో వివిధ రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకుని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జాతీయ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం అభివృద్ధి అధికారి రాజనర్సయ్య పేర్కొన్నారు. మెండోరా మండలం పోచంపాడ్‌లో 3 కోట్ల సామర్థ్యం కలిగిన చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని రూ.4కోట్ల 30లక్షల వ్యయంతో ఏడు కోట్ల సామర్థ్యానికి పెంచుతున్నట్లు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: జాతీయ చేపపిల్లల ఉత్పత్తి సామర్థ్యం ఎంత? ప్రస్తుతం ఎన్ని చేపపిల్లలను ఉత్పత్తి చేశారు?

ఎఫ్‌డీవో: ఉత్పత్తి కేంద్రం సామర్థ్యం కోటి కాగా, ప్రస్తుతం ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రాకపోవడంతో ప్రస్తుతం 21 లక్షల చేపపిల్లలను మాత్రమే ఉత్పత్తి చేశాం.

ఆంధ్రజ్యోతి: గతేడాది చేపపిల్లల ఉత్పత్తి ఎంత? ఉత్పత్తి చేయాల్సిన లక్ష్యం ఎంత?

ఎఫ్‌డీవో: గతేడాది కేంద్రంలో కోటి చేపపిల్లల ఉత్పత్తి లక్ష్యంకాగా, వర్షాలు ఆలస్యంగా కురవడంతో 42 లక్షలు మాత్రమే ఉత్పత్తి చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో గతేడాది ఎన్ని చేపపిల్లలను విడిచిపెట్టారు? వాటిని ఎక్కడినుంచి దిగుమతి చేసుకున్నారు?

ఎఫ్‌డీవో: ఉత్పత్తి కేంద్రంలో ఆశించిన స్థాయిలో చేపలు ఉత్పత్తి కాకపోవడంతో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి కొనుగోలు చేసి, 59 లక్షల చేపపిల్లలను విడుదల చేశాం.

ఆంధ్రజ్యోతి: జాతీయ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో ఏయే రకాల చేపపిల్లలను ఉత్పత్తి చేస్తారు? నిల్వ ఉంచే సామర్థ్యం ఎంత?

ఎఫ్‌డీవో: జాతీయ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో బొచ్చ, రోహు, మ్రిగాలా, బంగారుతీగ చేపపిల్లలను ఉత్పత్తి చేస్తారు. రెండు కోట్ల ఫ్రై సైజ్ చేపపిల్లల నుంచి మూడున్నర కోట్ల సామర్థ్యం వరకు నిల్వ ఉంచవచ్చు.

ఆంధ్రజ్యోతి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో చేపల వేట నిషేధం ఎప్పుడు విధిస్తారు? ఎందుకు విధిస్తారు?

ఎఫ్‌డీవో: జూలై, ఆగస్టు నెలల్లో ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే అలల ప్రవాహానికి చేపలు స్వయం ఉత్పత్తి జరుపుతాయి. ఈ కారణంగా ఉత్పత్తి జరిగే చేపల సంఖ్య పెరుగుతుందని చేపల వేట నిషేధిస్తారు.

ఆంధ్రజ్యోతి: మత్సకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ద్వారా ఎటువంటి పథకం అందుబాటులో ఉంది? ఇందులో ఏయే సౌకర్యాలు కల్పిస్తోంది?


ఎఫ్‌డీవో: ప్రభుత్వం ఎన్‌సీడీసీ (జాతీయ సహకార అభివృద్ధి సంస్థ) ద్వారా జిల్లాలోని 24 సంఘాలకు రూ.38 కోట్లు కేటాయించింది. ఇందులో సబ్సిడీపై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు, వలలు, తెప్పలు, మార్కెట్ షెడ్డు నిర్మాణాలు చేపడుతోంది. అదే విధంగా జిల్లాలో ఉన్న 342 చెరువులకు 2 కోట్ల చేపపిల్లలను, గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు 30 వేల చొప్పున చేపపిల్లలను సరఫరా చేయనున్నాం.

- బాల్కొండ

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల సమ్మెబాట

- డిమాండ్ల సాధన కోసం కాంట్రాక్ట్ కార్మికుల పోరాటం
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 150మంది కార్మికులు
- కార్మికుల సమ్మెతో రైతులకు తిప్పలే..

బోధన్ టౌన్: ఇంట్లో కరెంటు పోయిందంటే ట్రాన్స్‌కో అధికారులకు ఫోన్ చేస్తాం.. ఒకవేళ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దానికి మరమ్మతులు చేసే కార్మికుల బతుకుబండి తెరవెనుక దాగిఉన్న చీకటి ఎవరికీ తెలియదు. అసలు వారున్నారన్న సంగతే ఎవరికీ తెలియదు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేసే కార్మికులు సుమారు 150మంది వరకు ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌కో శాఖలో పలు విభాగాల్లో సిబ్బందిని రెగ్యులర్ చేయడంతో తమ డిమాండ్ల సాధన కోసం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు సమ్మెబాటు పట్టారు. తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు(ఎస్‌పీఎం) కార్మికుల సమస్యలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా కొన్ని సంవత్సరాల నుంచి ఎంతోమంది కార్మికులు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు షెడ్‌లలో పనిచేస్తున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న వీరికి నెలనెలా వేతనం తప్పా, ఎలాంటి ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు లేవు. వీరి కష్టం సైతం బరువుతో ముడిపడిఉంటుంది. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాక్టర్‌లోకి ఎక్కించాలన్నా, దించాలన్నా వారి శక్తినంతా ఉపయోగించాల్సి ఉంటుంది. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఈ కార్మికులకు యూనియన్ లేకపోవడంతో వారిలో చైతన్యం కరువైంది. ఎంతోమంది విద్యావంతులు సైతం కార్మికులుగా కాలం వెల్లదీస్తున్నారు. పొట్ట కూటి కోసం చేస్తున్న వారి కష్టం ఏ ప్రభుత్వానికీ పట్టడం లేదు. వారి సమస్యలను ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యమనే చెప్పాలి. వీరు చెమటోడిస్తే కానీ ట్రాన్స్‌ఫార్మర్ బాగుపడదు. అటువంటి కార్మికులు పడుతున్న గోస వర్ణనాతీతం.



మరమ్మతులకు వచ్చిన రైతుల ట్రాన్స్‌ఫార్మర్లు

● ఉమ్మడి జిల్లాలో

20 షెడ్లు.. 150మంది కార్మికులు..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మొత్తం 20 ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు షెడ్లు ఉండగా, వీటిల్లో సుమారు 150మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నవారే. వీరికి ప్రతి నెలా ఐదు వేల రూపాయల వేతనం మాత్రమే ఉంటుంది. ఖరీఫ్, రబీ వరినాట్ల సీజన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు షెడ్డుకు నిత్యం నాలుగుకు పైనే వస్తుంటాయి. వీరు రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి రైతులకు అప్పగిస్తుంటారు. ఇటువంటి సేవలు అందిస్తున్న కార్మికుల పనిని గుర్తించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారు. ప్రతీ షెడ్డులో కనీసం ఆరు నుంచి ఎనిమిదిమంది కార్మికులు గొడ్డు కష్టం చేస్తున్నారు. వీరి సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తే వారికి కొండంత అండగా నిలిచినవారవుతారన్నది గమనిస్తే మంచిది.

● కార్మికుల సమ్మెతో రైతులకు తిప్పలే..

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు షెడ్లలో పనిచేస్తున్న కార్మికులు సమ్మెబాట పట్టడంతో పరోక్షంగా ఈ ప్రభావం రైతులపై పడనుంది. వర్షాభావ పరిస్థితులతో బోరు మోటార్ల కింద వరినాట్లు సాగు చేసుకుంటున్న రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వెంటనే మరమ్మతుల కోసం ఈ షెడ్లకు తరలించాల్సి ఉంటుంది. షెడ్డుకు తరలించిన ట్రాన్స్‌ఫార్మర్లకు ఈ కార్మికులు మరమ్మతులు చేసి రైతులకు నిర్ణీత గడువులోగా అందజేస్తుంటారు. అలాంటి ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులు చేసే కార్మికులే సమ్మె బాట పట్టడంతో ఈ ప్రభావం అన్నదాతలపై తీవ్రంగా పడనుంది. ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు కాలిపోతే దానికి వెంటనే మరమ్మతులు చేయించుకోకుంటే పంటలు ఎండిపోయే ప్రమాదముంది. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

కార్మికుల డిమాండ్లు ఇవే..

- ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి.
- కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సీనియర్లను గుర్తించి పర్మినెంట్ చేయాలి.
- కనీస వేతనం రూ.20వేలు చెల్లించాలి.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం 20వేల రూపాయలు చెల్లించేలా ప్రభుత్వం ప్రకటించాలి. కాంట్రాక్ట్ పద్ధతిని ఎత్తివేసి, నేరుగా కార్మికులకు ప్రభుత్వమే వేతనాలు అందజేయాలి.

- ప్రతాప్‌రెడ్డి, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు

కార్మికులపై ఒత్తిడి తేవొద్దు..

డిమాండ్ల సాధన కోసం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు షెడ్ల కార్మికులు సమ్మె నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు, కాంట్రాక్టర్లు కార్మికులపై ఒత్తిడి చేసే కుట్రను మానుకోవాలి. ప్రతి కార్మికుడికి ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలి. కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ పెద్దలు చూడాలి.

- సింహాచలం, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

ఆధ్యాత్మికం

తీర్థంతో.. ఆరోగ్య, ఆధ్యాత్మిక శక్తి

ఆలయంలో దేవుడిని దర్శించుకున్న తరువాత మనం తీర్థం తీసుకుంటాం. కానీ తీర్థాన్ని మూడుసార్లు ఎందుకు తీసుకోవాలనే విషయం చాలామందికి తెలియదు. పూజ చేసిన తరువాత తీసుకునే తీర్థంలో పంచామృతాలు, తులసి దళాలు, సుగంధ ద్రవ్యాలు మంత్రశక్తులు ఉంటాయి. దీంతో ఆ తీర్థం అత్యంత పవి త్రంగా మారుతుంది. ఈ తీర్థం తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యం, ఆధ్యాత్మిక శక్తి మెరుగవుతాయి. మొదటిసారి తీర్థం తీసుకుంటే శారీరక, మానసిక శుద్ధి, రెండోసారి తీసుకుంటే న్యాయ, ధర్మ ప్రవర్తనలు చక్కబడతాయి. మూడోసారి తీసుకుంటే పవిత్రమైన పరమేశ్వరుని పరమ పదం అనుకుని తీసుకోవాలని పండితులు చెబుతున్నారు. తీర్థం తీసుకున్న తరువాత తలపై తుడుచుకోకూడదు. ఎందుకంటే తలపైన బ్రహ్మ దేవుడుంటాడని, మన ఎంగిలి బ్రహ్మకు అర్పనం చేసిన వారమవుతామని, అందుకారణంగా అలా చేయకూడదని పండితులు చెబుతున్నారు.

- బాన్సువాడ టౌన్

లీడర్ వాయిస్

శ్రావణ సోమ, శనివారాల్లో.. ఒంటిపూట బడులు నిర్వహించాలి

● బాల్‌రాజ్, తపస్ బాన్సువాడ మండల అధ్యక్షుడు



హిందువులకు అత్యంత పవిత్రమైనది శ్రావణమాసమైనందున ప్రభుత్వం శ్రావణ సోమ, శనివారాల్లో ఒంటిపూట బడులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఏ విధంగానైతే ఒంటిపూట బడులు నిర్వహిస్తారో అదే విధంగా శ్రావణ మాసంలో కూడా సోమ, శనివారాల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలి. ప్రభుత్వం గురుకుల పాఠశాలాలను ఏర్పాటుచేయడం హర్షణీయమే. కానీ ప్రభుత్వ పాఠశాలల్లోనే గురుకులాలను కొనసాగించినట్లయితే విద్యావ్యవస్థ మరింత బలోపేతమవుతుంది. ప్రభుత్వానికి ఖర్చులు కూడా తగ్గే అవకాశముంటుంది.

- బాన్సువాడ టౌన్

ఆ బిడ్డ నాకు పుట్టలే.. భార్యను రక్తం కారేలా బాదిన ప్రబుద్ధుడు

- అనుమానంతో అధికారుల ఎదుటే భార్యపై దాడి..
- అడ్డుకున్న సఖీ కేంద్రం సభ్యులు

> “ రెండున్నరేళ్ల క్రితం నిఖా చేసుకున్నాడు.. కొంత కాలం కాపురం కూడా చేశాడు. గల్ఫ్ వెళ్లి 15 నెలల తర్వాత వచ్చాడు. 4 నెలల బిడ్డను చూసి తనకు పుట్టలేదంటూ భార్యను రక్తం కారేలా కొట్టాడు. నేనే తప్పూ చేయలేదు.. డీఎన్ఏ పరీక్షకైనా సిద్ధమేనంటోది భార్య.



గాయపడ్డ పర్వీన్ సుల్తానా.. వాజిద్ ఖాన్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) 4 నెలలచిన్నారి

ఖిల్లా/పెద్దబజార్: కట్టుకున్న భర్తే అనుమానం పెంచుకున్నాడు. ఆ బిడ్డ తనకు పుట్టలేదంటూ భార్యను గోడకేసి కొట్టడంతో ఆమె తలపగిలి తీవ్రంగా రక్తం కారింది. చంపేందుకు యత్నించాడు. ఇది మంగళవారం సఖీ కేంద్రంలో జరిగిన ఘటన. అధికారులు అడ్డుకుని సత్వరమే వైద్యం చేయించడంతో ఆ అభాగ్యురాలికి ప్రాణాపాయం తప్పింది. పోలీసులు ఆ ప్రబుద్ధుడిని అరెస్టు చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన వాజిద్ ఖాన్ రెండున్నరేళ్ల క్రితం పర్వీన్ సుల్తానాను వివాహం చేసుకున్నాడు. భార్య గర్భవతి అయిన తర్వాత వాజిద్ ఉపాధి కోసం 15 నెలల క్రితం దుబాయ్ వెళ్లాడు. ఈ మధ్యనే తిరిగి వచ్చాడు. నాటినుంచి ఆ 4 నెలల బిడ్డ తనకు పుట్టలేదంటూ భార్యతో గొడవ పడుతున్నాడు. దీంతో సుల్తానా మహిళా పోలీసులను ఆశ్రయించింది. దీంతో అధికారులు వారిరువురినీ సఖీ కేంద్రానికి కౌన్సిలింగ్ కోసం పిలిపించారు. అధికారులు మాట్లాడుతుండగానే వాజిద్ భార్యను గోడ కేసి కొట్టడంతో తలపగిలి 10 కుట్లు పడ్డాయి. వాజిద్ ముఖంలో పశ్చాత్తాపం కనపడలేదు. తానే పాపం చేయలేదని, డీఎన్ఏ పరీక్షకైనా సరేనంటోంది పాపం సుల్తానా.



సౌదీలో పాలెం యువకుడు అశోక్ ఆత్మహత్య



మోర్తాడ్: మండలంలోని పాలెం గ్రామానికి చెందిన నర్వ అశోక్ (30) సౌదీలో ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం రాత్రి అశోక్ తన గదిలో ఉరివేసుకున్నట్లు మంగళవారం కుటుంబ సభ్యులకు తెలిసింది. ఆత్మహత్యకు కారణాలు తెలియ లేదు. కాగా, అశోక్ తల్లిదండ్రులది కామరెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్వ గ్రామం. 20 ఏళ్ల క్రితం వారు పాలెంలో స్థిరపడ్డారు. అశోక్ మరణవార్త తెలియగానే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

గల్ఫ్ నుంచి 75 రోజులకు స్వగ్రామానికి చేరిన ముత్తెన్న మృతదేహం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి గ్రామానికి చెందిన కూతురు ముత్తెన్న (46) మృత దేహం మంగళవారం స్వగ్రామానికి చేరింది. సౌదీలో పనిచేసే ముత్తెన్న కొద్ది నెలల క్రితం ఆ దేశంలో ట్యాంకర్ బోల్తాపడిన ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. ముత్తెన మృతి చెందిన 75 రోజులకు అతని మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. దాదాపు ఇరవై సంవత్సరాలుగా సౌదీ వెళ్లి వస్తున్న ముత్తెన్నకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

తేలని ఏజేడీ ఎల్లన్న సరెండర్ వ్యవహారం

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జేడీ ఎల్లన్న సరెండర్ వ్యవహారంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు జారీకాలేదు. కలెక్టర్ యోగితారాణా శనివారం జేడీ ఎల్లన్నను సస్పెండ్ చేసి ప్రభుత్వానికి సరెండర్ చేసిన విషయం విదితమే. ఎల్లన్న స్థానంలో ఏడీని ఇంచార్జిగా నియమించాలని ప్రభుత్వానికి సిఫారసు కూడా చేశారు. దీంతో ఆ శాఖ అధికారుల్లో అలజడి రేగింది. కాగా మంగళవారం కూడా ఎల్లన్న తన కార్యాలయంలో విధులకు హాజరయ్యారు. గొర్రెల పంపిణీ, సంఘాల ఏర్పాటు, లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలు ఎల్లన్నపై వేటు పడటానికి కారణమై ఉండొచ్చని ఆ శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే కలెక్టర్ కూడా జేడీని సరెండర్ చేసే సందర్భంగా ఇచ్చిన లేఖలో ఎంటువంటి కారణాలు తెలుపలేదని తెలిసింది. ఆయన స్థానంలో గొర్రెల పంపిణీ వ్యవహారాలు చూస్తున్న డాక్టర్ అహ్మద్‌ను ఇంచార్జిగా నియమించాలని కోరినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాతనే ఆయన రిలీవ్ అయ్యే అవకాశం ఉంది. కాగా తనకు మాత్రం ఎలాంటి ఉత్తర్వులు అందలేదని డాక్టర్ ఎల్లన్న ‘ఆంధ్రజ్యోతి’కి తెలిపారు.

‘చలాన’ కేసులో చివరి ఇద్దరికి బెయిల్


(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

బోధన్ నకిలీ చాలన్ల కేసులో నిందితులైన నారాయణదాస్ కృష్ణమాచారి, ధరణి శ్రీనివాస్‌రావులకు బెయిల్ మంజూరైంది. ఈ మేరకు మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మేరితారా దానమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.10 వేల వ్యక్తిగత పూచికత్తుతో పాటు మరో రూ.10వేల విలువైన ఇద్దరి పూచికత్తును సమర్పించాలని కోరారు. కోర్టులో కేసు ఉన్నన్ని రోజులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో వీరిరువురితో కలిపి నకిలీ చాలన్ల కేసులో మొత్తం తొమ్మిది మందికి బెయిల్ మంజూరైనట్లు తేలింది. అరెస్టు చేసి 90 రోజులు గడిచినా సీఐడీ చార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో మేజిస్ట్రేట్ నిందితులందరికీ బెయిల్ మంజూరు చేశారు.

15 లోగా పరీక్షల రుసుము చెల్లించాలి

నిజామాబాద్ అర్బన్: 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన డీసీఈబీ పరీక్షల రుసుము ఈ నెల 15లోగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు రూ.60లు చెల్లించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.50 చొప్పున, 6, 7, 8 తరగతుల విద్యార్థులు రూ.60 చొప్పున, 9, 10 తరగతుల విద్యార్థులు రూ.80 చొప్పున ఫీజు చెల్లించాలన్నారు. పరీక్ష రుసుమును సెక్రెటరీ, డీసీఈబీ నిజామాబాద్ పేరుమీద డీడీ రూపంలో చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. డీడీ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచాలన్నారు. డీడీ హార్డ్‌కాపీతో పాటు, రికగ్నేషన్ కాపీ జతచేసి సొంత చిరునామాగల ఐదు కవర్లతో సహా డీసీఈబీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,500
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్




లలితమహల్ : డీజే - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : వాసుకి 11.15, 2.15,6.15, 9.15
నటరాజ్: నిన్నుకోరి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : దండుపాళ్యం-2 - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతం నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : ముబారకన్ (హిందీ) - 6.15, 9.15, 11.15, 2.15.

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఫిదా - 10.40, 1.30, 4.25, 7.20, 10.20
స్క్రీన్ 2 - నిన్ను కోరి - 11.00, 1.50, 7.40
ముబారకన్ (హిందీ) - 6.30, 7.20
మున్నా మైఖేల్ (హిందీ) - 4.20, 10.20
స్క్రీన్ 3 - గౌతమ్ నంద - 10.40, 1.40, 4.40, 7.40, 10.35

- నిజామాబాద్ అర్బన్

విద్యుదాఘాతంలో గిరిజన రైతు మృతి



డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గిరిజన తండాకు చెందిన రైతు ఫిరియా (30) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మంగళవారం ఫిరియా తన పొలంలో మోటారును మరమ్మతు చేస్తుండగా ఆకస్మికంగా విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య కవిత ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి ఎస్సై నరేందర్‌రెడ్డి చేరుకొని కేసు నమోదు చేశారు. శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఫిరియాకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.



హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

ఖరీఫ్‌కు సరిపడా ఎరువులను సిద్ధంగా ఉంచాం



హన్మాండ్లు, పీఏసీఎస్ కార్యదర్శి, పిప్రి

ఆంధ్రజ్యోతి: పిప్రి పీఏసీఎస్ పరిధి లోఎన్ని గ్రామాలు ఉన్నాయి? ఎంత మంది సభ్యులు ఉన్నారు?

కార్యదర్శి: సొసైటీ పరిధిలో పిప్రి, మంథని, మగ్గిడి, ఖానాపూర్, అమ్దాపూర్ గ్రామాలు ఉన్నాయి. 1330మంది సభ్యులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: ఈఖరీఫ్‌లో ఎంత మంది రైతులకు రుణాలు అందజేశారు?

కార్యదర్శి: ఈ ఖరీఫ్‌లో మూడు కోట్ల రూ.9లక్షల సల్పకాలిక రుణాలుగా అందజేశాం.

ఆంధ్రజ్యోతి: రుణాల రికవరీ ఏలా ఉంది? దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారా?

కార్యదర్శి:గత సంవత్సరం 95శాతం రుణాలు రికవరీ చేశాం. ప్రస్తుతానికి దీర్ఘకాలిక రుణాలు కొత్తగా ఇవ్వలేదు. గతంలో ఇచ్చిన వాటిలో 80శాతం రికవరీ చేశాం.

ఆంధ్రజ్యోతి:ధాన్యంకొనుగోలు కేంద్రం ద్వారా ఎంతధాన్యం కొనుగోలు చేశారు?

కార్యదర్శి: గతరబీ సీజన్‌లో పిప్రి, మగ్గిడి, అమ్దాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 85వేల బస్తాల ధాన్యం,35వేల క్వింటాళ్ల కొనుగోలు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉంచారా?

కార్యదర్శి: ప్రస్తుతానికి నాలుగు గోదాంలో ఎరువులు నిల్వ ఉన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: సొసైటీకి గోదాంలు ఉన్నాయా?

కార్యదర్శి: ఎరువుల బస్తాలు నిల్వ చేసుకోవడానికి సొసైటీ పరిధిలో పిప్రి, మంథని, అమ్దాపూర్, మగ్గిడి గ్రామాల్లో సొంత గోదాంలు ఉన్నాయి.

-ఆర్మూర్‌రూరల్

లెన్స్ స్టోరీ

గుంతలమయమై రోడ్డు...



ఆర్మూర్ మండలం మామిడిపల్లి శివారులోని పాత 44వ జాతీయ రహదారిపై గుంత ఏర్పడి ప్రజలకు ఇబ్బందిగా మారింది. రహదారిని ఆనుకుని పెద్ద గుంత ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంత మరింత పెద్దగా తయారై వాహన దారులకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు గుంతను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

-ఆర్మూర్‌రూరల్

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మోచి సంఘ నాయకులు

ఆర్మూర్ అర్బన్ : టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్ర పటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పట్టణంలోని లెదర్‌పార్క్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి, సంజయ్‌సింగ్ బబ్లు, అర్గుల్ సురేష్, కలిగోట గంగాధర్, కొక్కుల రమాకాంత్, జాగిర్ధార్ శ్రీనివాస్, పోలమధుకర్, జోశ్రీనివాస్, మల్యాల రాజుబాబు, బోండ్ల సంతోష్, పింజ వినోద్ పాల్గొన్నారు.

ఆర్మూర్ అర్బన్ : లెదర్ పార్క్‌కు నిధులు మంజూరు చేయించడాన్ని హర్షిస్తూ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మోచిసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్ మార్కెట్ యార్డ్‌లో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. లెదర్ పార్క్‌తో మోచీ సంఘ సభ్యులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత, ఎమ్మె ల్యే జీవన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ యామాద్రి కవితా భాస్కర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని లెదర్‌పార్క్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి 10.01 కోట్ల నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఇట్టెడి లింగారెడ్డి, నాయకులు యామాద్రి భాస్కర్ , సభ్యులు సదాశివ్ రెడ్డి, చిన్న నర్సింలు, కొట్టాల మోహన్, చందు, మహిపాల్, అమర్‌జీవన్, దొన్కంటి గంగారాం, కొడిగెల మల్లయ్య, మహేందర్‌రెడ్డి, సిరిసిల్ల పుష్ప పాల్గొన్నారు.

సైన్స్ కాంగ్రెస్‌పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని మోడల్ స్కూల్‌లో మంగళవారం 25వ బాల సైన్స్ కాంగ్రెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఏడు అంశాలతో దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక ప్రాధాన్యతతో కూడిన ప్రాజెక్టులను తయారు చేయావల్సిన అవసరముందని జిల్లా సైన్స్ అధికారి కే. గంగాకిషన్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ అనే ప్రదాన అంశంతో పాటు సహజ వనరుల నిర్వహణ , ఆహారం, వ్యవసాయం, శక్తి వనరులు ఆరోగ్యం పరిశుభ్రత, జీవనశైలులు , జీవనోపాదులు, విపత్తు యాజమాన్యం సాంప్రదాయక విజ్ఞాన వ్యవస్థలు అనే ఏడు ఉప అంశాలలో ప్రాజెక్టులను రూపొందించాలని వాటిని అక్టోబర్‌నెలలో ఇందూర్ మోడల్ స్కూల్ జరిగే జిల్లా స్థాయిలో జరిగే సైన్స్ కాంగ్రెస్‌కు పంపాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎన్నుకోబడిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎంపికవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హస్నాత్, శ్రీపాల్, గోవర్ధన్, సురేష్, తులసి, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మొక్కలను నాటాలి.. సంరక్షించాలి'



మొక్కలు నాటుతున్న జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి డీవీరెడ్డి



పిప్రిలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్మూర్: జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డీవీరెడ్డి మంగళవారం ఆర్మూర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం, సంరక్షించడం బాధ్యతగా భావించాలన్నారు. మానవాళికి చెట్లు ముఖ్యమని గుర్తెరగాలన్నారు. హరిత హారంలో రవాణాశాఖ కూడా భాగస్వామి అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలంలోని పెర్కిట్, పిప్రి , గోవింద్‌పేట్ గ్రామాలలో మంగళవారం హరితహారం గ్రామసభలు నిర్వహించారు. మొక్కలు పరిశీలన వాటి పరిస్థితిని తెలుసుకునేందుకు డిగ్రీ కళాశాల విద్యార్థులను పంపించారు. పెర్కిట్‌లో విద్యార్థినులు సుప్రియ, మేథాశ్రీ 40 వేల మొక్కలను పరిశీలించారు. పిప్రిలో హరితహారంలో నాటిన 58 వేల మొక్కలనువిద్యార్థినులు సంధ్య, సుచిత పరిశీలించారు. మొక్కల సంరక్షణ ప్రతి రోజు నాటిని అందజేయాలని సూచించారు. గోవింద్‌పేట్‌లో 40 వేల మొక్కలు నాటగా సుమ, రాజకళ పరిశీలించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో, ఈవోపీఆర్డీ దామోదర్, సర్పంచ్‌లు విజయలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రతీ పౌరుడు చట్టాన్ని గౌరవించాలి'

బాల్కొండ: సమాజంలో ప్రతీ పౌరుడు చట్టాన్ని గౌరవించాలని తహసీల్దార్ పండరినాథ్, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బాల్కొండ మండలం శ్రీరాంపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న దళిత వాడలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దళితులకు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కులం, వర్గం లనే బేధాభిప్రాయాలు లేకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. అంటరానితనం రూపుమాపాలని పిలుపు నిచ్చారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన చిన్నయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ప్రభాకర్ గుప్తా, టీఆర్ఎస్ నాయకులు సుదర్శన్, వార్డు సభ్యులు గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ స్వాతి వినూత్న

ఆర్మూర్ రూరల్ : తొమ్మిది నెలల వయస్సునుంచి 15 సవంత్సరాల పిల్లలకు మీజిల్స్ రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని స్వాతివినూత్న అన్నారు. మంగళవారం ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని డ్వాక్రా భవన్‌లో మహిళాలకు మీజిల్స్ రూబెల్లా టీకాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీనుంచి వచ్చే నెల 17వ తేదీవరకు ఎంఆర్‌వాక్సిన్ వేస్తారని తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ పై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ముగ్గురి విజేతను ఎంపిక చేయాలని ఆమె కోరారు. అదే విధంగా సెయింటెన్స్ పాఠశాలలో ఉపాద్యాయులకు ఎంఆర్‌వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇవో నాగరాజు, పీహెచ్‌ఎన్ స్వరూప, హెల్త్ సూపర్ వైజర్ శంకర్; ఆరోగ్య కార్యకర్తలు గణేష్, శ్యామల, ఎస్తేర్, డ్వాక్రా లీడర్‌లు, సవిత, మంజూర పాల్గొన్నారు.

నందిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల్లోని విద్యార్థులకు మీజిల్స్‌రూ బెల్లా పై అవగాహన కల్పించారు. వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడు తూ సీజనల్ వ్యాధులపై వివరించారు. మీజిల్స్, రూబెల్ల టీకాల గురించి తెలిపారు. టీకాలు వేసుకునే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మహేంధర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ముత్తెన్న,టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.



హైస్కూల్‌లో మీజిల్స్, రూబెల్లాపై అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి

జిల్లా ఉత్తమ లయన్ చైర్మన్‌గా చాకు లింగం

బాల్కొండ: గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ బాల్కొండ లయన్స్ నుంచి జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన చాకులింగంకు జిల్లా ఉత్తమ చైర్మన్ అవార్డు అందుకున్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో లయన్స్ గవర్నర్ ఓబుల్ రెడ్డి చేతుల మీదిగా చాకులింగం జిల్లా ఉత్తమ లయన్స్ చైర్మన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో లయన్స్ సేవలను మరింత విస్తరింప చేసి, నిరాటంకంగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోశెట్టి, సభ్యులు రమేష్, గంగసాయన్న, తదితరులు పాల్గొన్నారు.

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఈ	9440811622	ట్రాన్స్‌కో ఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కో ఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9959558287				

ఏలియానాయక్ తండాలో మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న సీఐ

మాక్లూర్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మంగళవారం మాక్లూర్ గ్రామ సచివాలయ పరిధిలోని ఏలియానాయక్ తాండాలో సీఐ బుచ్చయ్య మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలతో పాటు దేవాలయాలు, శ్మశాన వాటికలు, పొలంగట్ల వెంబడి, అటవీ ప్రాంతంలో మొక్కలను నాటాలన్నారు. మొక్కల వల్ల ఎంతో మేలు జరుగుతుందని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు తాండా వాసులు పాల్గొన్నారు.



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆర్మూర్‌లో..

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ శివారులో తెలంగాణ హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను ఎంపీడీవో లింగయ్య, డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం పరిశీలించారు. ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ హరితహారంలో భాగంగా నాటిన మొక్కల పరిశీలనకు గిరిరాజ్ కళాశాల విద్యార్థులను థర్డ్ పార్టీ పరిశీలనగా పంపించారు. వీరు ప్రతి గ్రామంలో నాటిన మొక్కలను లెక్కించడంతో పాటు మొక్కల పరిస్థితిని గమనిస్తున్నారు. చేపూర్‌లో మంగళవారం విద్యార్థులతో కలిసి ఎంపీడీవో లింగయ్య మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోవింద్‌పేట్‌లో వ్యవసాయ సమాచార కేంద్రం ఏర్పాటు

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు నాగరాజు, అల్తాఫ్, సందీప్, సాయికృష్ణ, భీంరావు, మధుకర్‌లు స్టడీ టూర్‌లో భాగంగా నెల రోజులుగా గ్రామంలోని ఉంటూ రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తున్నారు. రైతులకు, పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని జీపీ కార్యాలయం వద్ద ఉంచడం ద్వారా రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూగు ప్రభాకర్, కార్యదర్శి గంగా మోహన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

'మాయాపూర్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి'



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గ్రామస్థులు



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నందిపేట:మండలంలోని ఉమ్మెడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మాయాపూర్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు మగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వీడీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిశారు. గ్రామంలో సరిపడా జనాభా, ఓటర్లు ఉన్నారని, పంచాయతీ లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాయాపూర్‌ను త్వరలోనే గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

గంగాసముందర్‌లో కమ్యూనిటీ భవనం..

నందిపేట మండలంలోని గంగాసముందర్ గ్రామంలో యాదవుల కమ్యూనిటీ భవనం నిర్మాణంకు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి రూ.4లక్షలు మంజూరు చేశారు. మంజూరు పత్రాన్ని కులస్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌవర అధ్యక్షులు కేజీ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజమల్లు, వేణు, దేవేందర్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిని వెల్మల్ గ్రామస్థులు సన్మానించారు. తుర్క దేవుని గుడి నుంచి ఎస్సీ కాలనీ వరకు సిమెంట్ రోడ్డును నిర్మించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కోమట్‌పల్లి రాజన్న, కోట జాన్, కేజీ సురేష్, గాదరి లింగం తదితరులు ఉన్నారు.

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో ఆది వాసి నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంఘ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డికి విన తిపత్రం అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని నాయకపోడు సంఘ సభ్యులు కలిశారు. తమ కుటుంబాలు అధికంగా ఉన్నాయని సంఘ సభ్యుల సమావేశాలకు, ఇతర శుభకార్యాలకు సంఘ భవనం లేక అసౌకర్యంగా ఉందని సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంఘ భవనా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, సంఘ సభ్యులు గట్టు నర్సయ్య, ప్రవీణ్, రాజేశ్వర్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

'భగత్‌సింగ్, జాజ్జిరెడ్డిల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి'



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న రవీందర్

మాక్లూర్: విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కామ్రేడ్ భగత్‌సింగ్, జాజ్జిరెడ్డిల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ స్వాగత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించుకోవడంలో విద్యార్థులు ముందుండి పోరాడాలన్నారు. విద్యావైద్యాన్ని ప్రజలతో ఉచితంగా నాణ్యమైన దిగా అందించాల్సిన ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. ముఖ్యంగా విద్యావిధానాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుందని ఇకనైనా విద్యారంగాన్ని సంస్కరించే చర్యలను యుద్ధప్రాతిపదికన చేప ట్టాలని డిమాండ్ చేశారు. పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద విషసంస్కృతికి పబ్బులు, ఫ్రెషర్స్ పార్టీలకు వ్యతిరేకంగా ప్రగతిశీల ఆలోచనలతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు కల్పన, ఎం.ప్రణయ్, సుశీల్, రంజిత్, అరవింద్, రాకేష్, స్వప్న, ప్రత్యూష, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్మీలిఫ్ట్ ద్వారా ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి'

వేల్పూర్: లక్ష్మీలిఫ్ట్ ద్వార ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ తెలంగాణ కో-చైర్మన్ అన్వేష్‌రెడ్డి కోరారు. మంగళవారం వేల్పూర్ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభమై 50 రోజులు పూర్తవుతున్నా వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఎస్సారెస్పీలో లిఫ్ట్ ద్వార లక్ష్మీకాలువతో నీటిని సరఫరాచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం లక్ష్మీకాలువ లిఫ్ట్‌ద్వార నీటిని విడుదల చేసేందుకు అన్నివిధాల అవకాశాలు ఉన్నప్పటికి రైతులకు నీటిని అందించకపోవడం బాధకరమన్నారు. ఎస్సారెస్పీలో 1045 అడుగుల వరకు నీరు ఉంటే లిఫ్ట్ ద్వార లక్ష్మీకాలువకు నీటిని అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ1055 అడుగుల నీటి నిలువ ఉన్నప్పటికి లక్ష్మీ కాలువ ద్వార నీటిని విడుదల చేయకపోవడం పట్ల ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలన్నారు. నీటిని విడుదల చేస్తే బాల్కొండ, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాలలోని సుమారు 40 వేల ఎకరాలకు పైగ వ్యవసాయ సాగులో ఉంటుందన్నారు. రైతులు వరినార్లు పోసుకుని నాట్లు వేయడనికి ఎదురు చూస్తుంటే వరుణుడు కనుకరించకున్నా, కనీసం ప్రభుత్వం రైతులపై కరుణ చేపడంలేదని విమర్శించారు. వేసిన పంటలు, వరినారుమళ్లు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు మిషన్‌భగీరత పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారేతప్ప లక్ష్మీ లిఫ్ట్ ద్వార సాగునీరందిస్తామన్న ఆలోచనలు చేయకపోవడం విడ్డురమన్నారు. పంటలు ఎండిన తర్వాత లక్ష్మీలిఫ్ట్‌ద్వార నీరందించినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని అన్నారు. సమావేశంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం హరికిషన్, నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొండి అశోక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు'



మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్

ఆర్మూర్‌అర్బన్: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస లై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండ్ జ్యోతికిరణ్ అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాలు తీసుకోవద్దు బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్, మానసిక వైద్య నిపుణులు విశాల్, ఎన్‌ఎస్ఐ జిల్లాకో-ఆర్డినేటర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్లూర్ మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలం అప్పగింత



దాస్‌నగర్ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మాక్లూర్: మండలంలోని బోర్గాం(కె) గ్రామ సచివాలయ పరిధిలోని దాస్‌నగర్ గ్రామ శివారులో సబ్‌స్టేషన్ పక్కన విజయ్ రూరల్ కళాశాల ఎదుట గల 683/1 సర్వే నంబర్‌లోని పంత్తొం దిన్నర గుంటల భూమిని మంగళవారం పోలీస్‌శాఖకు అప్పగించినట్లు సర్వేయర్ కిరణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని మాదాపూర్‌లో పోలీస్ స్టేషన్ ఉండగా ప్రభుత్వం మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. దీంతో మాక్లూర్ పోలీస్ స్టేషన్‌ను మాదాపూర్‌లో కాకుండా దాస్‌నగర్ వద్ద నిర్మిస్తే అందరికి అనువుగా ఉంటుందని భావించారు. దీంతో రెవెన్యూ శాఖ వారు భూమిని అప్పగించడంతో పనులు వెంటనే ప్రారంభిస్తామని ఎస్సై రామునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, వీఆర్వో ఆనంద్, సర్పంచ్‌లు ఉన్నారు.

సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయ సదస్సుకు తరలిన నాయకులు

ఆర్మూర్ అర్బన్ : హైదరాబాద్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం సదస్సుకు మంగళవారం ఆర్మూర్ నుంచి సీపీఐ నాయకులు వాహనంలో తరలివెళ్లారు. అర్హులైన దళితులకు మూడు ఎకరాల భూమి, ఉద్యోగం పంపిణీ చేయాలని, నిరుద్యోగ యువతకు బ్యాంక్ లింకేజీ లేకుండా ఉపాధిరుణాలు, తదితర సమస్యలపై సదస్సులో చర్చించి ప్రణాళిక రూపొందించి ఉద్యమ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోగుల నగేష్ గౌడ్, రాజశేఖర్, ముత్తెన్న, మున్నాబాయి, అఖిలేష్, అనిల్ ఉన్నారు.

ఎంపీటీసీల గౌరవ వేతనం మంజూరు

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలకుగాను నాలుగు నెలల గౌరవ వేతనం మంజూరయ్యినట్లు ఎంపీడీవో లింగయ్య నాయక్ తెలిపారు. ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు గౌరవ వేతనం మంజూరయ్యిందని, దీనిలో నుంచి వీరికి ఏప్రిల్ నుంచి జూలై వరకు వేతనాలను వారివారి బ్యాంకు అకౌంట్‌లో వేయడం జరుగుతుందన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మాక్లూర్ : మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో యతగిరి బ్రహ్మయ్య (51) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై రామునాయుడు తెలిపారు. మృతుడు నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినవాడకాగా కూలీ పనులకోసం 15 రోజుల క్రితం గొట్టుముక్కల గ్రామానికి వచ్చాడు. సోమవారం రాత్రి సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అపస్మారక స్థితిలోఉన్న బ్రహ్మయ్యను ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందాడని అన్నారు. మృతునికి భార్య సోలమ్మ, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

చుక్కలు కలపండి




నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



దారి కనుక్కోండి




చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.

రంగులు వేయండి




బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్


1. I would if I could, and if I couldn't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

మొఖం చాటేసిన మేఘం..

అన్నదాత ఆగం

● ఎండుతున్న పంటలు



(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లాలో సగటు వర్షపాతం ఇప్పటి వరకు నమోదు కాలేదు. జిల్లా అంతటా సగటు వర్షపాతం కంటే తక్కువగానే ఉన్నాయి. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 3లక్షల 13వేల 517 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సంవత్సరం 4.89లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేశారు. నిర్ణయించిన లక్ష్యంలో 72 శాతం మాత్రమే సాగు అయింది. జిల్లాలో ఇప్పటి వరకు ఒకలక్షా 40వేల ఎకరాల్లో వరి సాగు అయింది. జిల్లాలో 2లక్షల 2వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేశారు. నిర్ణయించిన లక్ష్యంలో కేవలం 69 శాతం మాత్రమే ఈ ఖరీఫ్‌లో సాగు అయింది. జిల్లాలో సోయాబిన్ ఒకలక్షా 50వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేయగా ఒకలక్షా 3వేల ఎకరాల్లో మాత్రమే సాగు అయ్యింది. నిర్ణయించిన లక్ష్యంలో 77 శాతం మాత్రమే పంటలు వేశారు. మొక్కజొన్న 42వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేయగా కేవలం 39 వేల ఎకరాల్లో మాత్రమే సాగు అయ్యింది. నిర్ణయించిన లక్ష్యంలో 90 శాతం వేశారు. వీటితో పాటు ఇతర పంటలను సాగు చేశారు. జూన్, జూలై నెలల్లో వర్షాల మీద ఆధారపడి ఈ పంటలు వేశారు. జూన్‌లో ఒక మోస్తారు వర్షం పడిన జూలై నెలలో మాత్రం అంతగా పడలేదు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో జూన్ నెలలో 15 సెంటీమీటర్ల వర్షం పడాలి. జిల్లా అంతటా 150 మిల్లీమీటర్ల వర్షం పడితేనే పంటలకు సరిపోతుంది. ఆ నెలలో 120 మిల్లీమీటర్లకు మించలేదు. జూలై నెలలో ప్రతిరోజు సగటున ఒక సెంటీమీటర్ వర్షం పడాలి. నెల అంతా కలిపి 30 సెంటీమీటర్లు పడాలి. జిల్లాలో ఈ రెండు నెలలు కలిపి కేవలం 31.3 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే పడింది. ఈ పంటలపై వర్షాభావ ప్రభావం తీవ్రంగా కనిపిస్తుంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం జిల్లాలో మొత్తం వర్షం జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు కలిపి 93 సెంటీమీటర్ల వర్షం పడాలి. జిల్లాలో రెండు నెలలకు మాత్రం తక్కువగా పడింది. ఆగస్టు నెల మొదలైంది. ఈ నెలలో సగటు వర్షపాతం 30 సెంటీమీటర్లు పడాలి. జూలై నెలలో 15 సెంటీమీటర్లు సగటున వర్షం పడాలి. ఇలా పడితేనే పంటలకు ఉపయోగం ఉంటుంది. రెండు పంటలకు నీరు అందుతుంది. జిల్లాలో ప్రస్తుతం వేసిన వరి, మొక్కజొన్న, సోయాపంటలకు సాగు నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిజాంసాగర్, ఎస్సారెస్పీ, గుత్ప, అలీసాగర్, లక్ష్మికాలువల ద్వారా సాగు నీరు అందుతదని పంటలు వేసిన రైతులకు ప్రస్తుతం చుక్కలు కనిపిస్తున్నాయి. వేసిన పంటలకు నీళ్ల అందక పొలాలు నెర్రలు బారుతున్నాయి. కొన్నిచోట్ల ఎండిపోతున్నాయి. సోయా పంటకు కావాల్సిన నీరు అందడం లేదు. జిల్లాలో గత పది రోజులుగా గట్టి వర్షం ఎక్కడా పడలేదు. నామమాత్రం పడటం వల్ల జిల్లాలోని మొక్కజొన్న, సోయా, వరిపంటలకు ఉపయోగపడటం లేదు. ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ఏరియా అయిన మహారాష్ట్రలో సైతం వర్షాలు పడలేదు. అక్కడ కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడింది. వర్షాలు పడకపోవడం వల్ల గోదావరికి వరద రాకపోవడంతో మహారాష్ట్రలోని ఏ ప్రాజెక్టులో కూడా నీరు చేరలేదు. జిల్లాలోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులలో విడుదల చేసేందుకు కావాల్సిన నీళ్ల లేవు. నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని వరి పొలాలను రక్షించేందుకు తక్షణమే సింగూరు జలాలను విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేస్తున్నారు. రైతుల పంటలను కాపాడాలని కోరుతున్నారు. వర్షాలు బాగా పడకపోవడంతో భూగర్భ జలాల వినియోగం భారీగా పెరిగింది. జిల్లాలో నెలరోజుల పాటు బాగా పోసిన బోర్లు కూడా వినియోగం పెరగడంతో గత వారం రోజుల నుంచి నీళ్ల తగ్గాయి. భూగర్భ జలాలు తగ్గిన కొద్దీ బోర్లకింద సాగు చేసిన పంటలకు నీళ్ల అందడం లేదు. ఒకేసారి భూగర్భ జలాలు తగ్గి వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎలాగైనా పంటలు కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాగే మరో 15రోజుల పాటు కొనసాగితే వేసిన పంటలు కూడా చేతికొచ్చే పరిస్థితి ఉండదని వ్యవసాయ అధికారులే అంచనా వేస్తున్నారు. రైతులకు ఈ వాతావరణం ఉంటే పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం ఉండదు. రెండు భారీ వర్షాలు పడితే తప్ప ఈ పంటలను కాపాడే పరిస్థితి ప్రస్తుతం జిల్లాలో లేదు. ప్రభుత్వం 9గంటల కరెంటు అవసరం ఉన్నచోట అందిస్తున్నా రైతులు వినియోగించుకోని పరిస్థితి ప్రస్తుతం ఏర్పడుతుంది. భూగర్భ జలాలు తగ్గడంలో 6గంటలు మించి ఎక్కువ మంది రైతులు వినియోగించడం లేదు. వర్షాలు భారీగా పడి భూగర్భ జలాలు పెరిగితే రైతులు 9గంటలు లేదా 24 గంటలు ఇచ్చినా వినియోగించుకునే పరిస్థితి జిల్లాలో ఉంది. వర్షాలు ఈ నెలలో భారీగా పడితే తప్ప జిల్లాలోని రైతుల పంటలు చేతికొచ్చే అవకాశం లేదు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల ఆరుతడి పంటలకు కొంత ఉపయోగకరమేనని జేడీఏ వాజిద్ హుస్సేన్ తెలిపారు. వరిపంటకు మాత్రం కష్టమేనని ఆయన వివరించారు.

సాగునీటి విడుదలకు

పెరుగుతున్న డిమాండ్

ఆర్మూర్ : వర్షాలు కరువకపోవడంతో ప్రాజెక్టులో ఉన్ననీటి విడుదలకు డిమాండ్ పెరుగుతోంది. ఎండుతున్న పంటలను రక్షించుకోడానికి నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. శ్రీరాంసాగర్‌లో లక్ష్మీ ఎత్తిపోతల లిఫ్టు పూర్తయింది. లక్ష్మీ కాలువ కింద 36756 ఎకరాల ఆయకట్టు ఉంది. లక్ష్మీకాలువ హెడ్ రెగ్యులేటర్ ఎగువ భాగంలో ఉండేది. ప్రాజెక్టులో 1065 అడుగుల స్థాయిలో నీరుంటేనే లక్ష్మీకాలువకు నీరందేది. లక్ష్మీకాలువ హెడ్‌రెగ్యులేటర్ ఎగువ భాగంలో ఉన్నందున కాల్వకు నీరందించడానికి కింద భాగంలో లిఫ్టు నిర్మించారు. 1045 అడుగుల స్థాయిలో నీరున్నప్పటికీ లిఫ్టు లక్ష్మీకాలువకు నీరందిస్తుంది. ఈ లిఫ్టులో నాలుగు మెటార్లు బిగించారు. వాస్తవానికి 2007 పనులు ప్రారంభించినా పనులు పూర్తికాలేదు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అదనంగా నిధులు మంజూరు చేయించి లిఫ్టు పనులు పూర్తి చేయించారు. మూడు మోటార్లు ఇదివరకే బిగించగా, తాజాగా మరో మోటారు బిగించడం పూర్తయింది. దీనిని ట్రయల్ రన్ చేస్తే ఆయకట్టుకు నీరందే అవకాశముంది. సోమవారం నాలుగో మోటార్ ట్రయల్ రన్ చేస్తారని సమాచారం వచ్చింది. కానీ ఎందుకో మళ్లీ వాయిదా వేశారు. ప్రస్తుతం వర్షాభావం ఏర్పడినందున ఈ పరిస్థితుల్లో లక్ష్మీ నీరు అందిస్తే ఎంతో ఆదుకున్నట్లయ్యేది. ఈనీటి కోసం బాల్కొండ నియోజకవర్గ రైతులు ఎదురు చూస్తున్నారు. కాకతీయ కాలువ లికేజీ నీటితో కాలువ వెంట ఉన్న గ్రామాల రైతులు వ్యవసాయం చేసేవారు. కాకతీయ కాలువ లీకేజీలను ఐదేళ్ల కిందట బంద్ చేసి రైతుల నోట్లో మట్టికొట్టారు. అప్పుడప్పుడు కాకతీయ కాలువకు నీరు వదిలితేనే రైతులు తమ పంటలకు సాగునీరందించుకునే పరిస్థితి ఏర్పడింది. 15 రోజుల కిందట జగిత్యాలకు తాగు నీరందించడానికి కొద్దిగా నీరు విడుదల చేశారు. మళ్లీ విడుదల చేయడం లేదు. కాకతీయ కాలువ మరమ్మతు పనులు జరుగుతుండడంతో నీరు విడుదల చేయడానికి అవకాశం లేకుండాపోయింది. మరమ్మతు పనులు బంద్ చేసి నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

● సింగూరు నీటి విడుదల కోసం..

నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా సింగూరుకు నిర్మించారు. ఆ తర్వాత జంట నగరాలకు తాగునీరందించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతినెలా కొంత నీరు విడుదల చేస్తామనే ఒప్పందం ఉంది. దీని ప్రకారం నీరు విడుదల చేయడం లేదు. సింగూరు నుంచి జంటనగరాలకు తాగునీరందించడమే గాక తాజాగా మెదక్, సంగారెడ్డి జిల్లాలకు సాగునీరందించడానికి కాలువలు తవ్వారు. కాలువల ద్వారా గత సంవత్సరం సాగునీరు కూడా అందించారు. కొత్తగా సాగునీరందించి అక్కడి రైతుల మనసు గెలుచుకోవడానికే ప్రయత్నాలు జరుగుతున్నాయే తప్ప నిజాంసాగర్ చివరి ఆయకట్టు రైతుల ప్రయోజనాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సింగూరు లో 18.5 టీఎంసీల నీరున్నందున కనీసం ఐదు టీఎంసీలు విడుదల చేస్తే జిల్లా రైతులను ఆదుకున్నట్లవ తుంది. వర్షాలు కురవనందునే రైతులు ప్రాజెక్టు నీటి కోసం పట్టుబడుతున్నారు. ఇప్పటికే నాట్లు వేసుకున్న రైతులు వర్షాలు లేక పంటలు ఎండిపోతుండటంతో ఆందోళన చెందుతున్నారు.

10న పోచంపాడ్‌కు రానున్న సీఎం

- **ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన**
- **భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న సీఎం**
- **నేడు జిల్లాకు రానున్న మంత్రి హరీష్‌రావు**

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ జిల్లాకు రానున్నారు. ఎస్సారెస్పీ పునరుజీవ పథకానికి, కాలువల ఆధునికీకరణ పనులకు ఈనెల 10న శంకుస్థాపన చేయనున్నారు. పోచంపాడ్ వద్ద రైతులతో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని అన్ని జిల్లాలకు చెందిన రైతులందరు పాల్గొనను న్నారు. పోచంపాడ్ వద్ద ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఈ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఈ విషయాన్ని ఎస్సారెస్పీ ఇంజనీర్లతో మంగళవారం సీఎం స్వయంగా ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. సీఎం రాక సందర్భంగా నేడు అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఎస్సారెస్పీ, పోచంపాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఇక మహర్ధశ పట్టనుంది. రివర్స్ పంపింగ్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నింపేందుకు ఎస్సారెస్పీ పునర్జీవ పథకంను వెయ్యి కోట్లతో సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులన్నీ పూర్తయితే కాళేశ్వరం నుంచి గోదావరి నీటిని లిఫ్ట్‌ద్వారా పంపిణీ చేయనున్నారు. మేడిగడ్డ నుంచి పైప్‌లైన్ ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేస్తారు. అక్కడి నుంచి కడెం, సదర్‌మాట్ ప్రాజెక్టుల ద్వారా ఎస్సారెస్పీకి పైప్‌లైన్‌లు వేస్తారు. వాటి ద్వారా ఎస్సారెస్పీని నింపుతారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రెండు పంటలు పండే విధంగా నీటిని పంపిణీ చేయనున్నారు. గోదావరికి మహారాష్ట్ర నుంచి వరద రాకున్నా కాళేశ్వరం వద్ద వచ్చే నీటి ద్వారా ఈ ప్రాజెక్టును నింపుతారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని నిజామాబాద్, జగి త్యాల్, నిర్మల్, కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని 14.3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ పథకంను డిజైన్ చేశారు. ఎస్సారెస్పీ పరిధిలోని కాలువలను కూడా ఆధునీకరించనున్నారు. వీటి కోసం వెయ్యి కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. ఈ పథకం కూడా అదే రోజు శంకుస్థాపన చేయనున్నారు. ఎస్సారెస్పీకి ఈ రెండు పథకాల ద్వారా 2వేల కోట్లను వెచ్చిస్తున్న ప్రభుత్వం అదేరీతిలో రైతుల్లో నమ్మకం కలిగించేందుకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఆయకట్టు పరిధిలోను రైతులను తరలించే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రాజెక్టుకు ఏ విధంగా నీటిని తరలిస్తామో సీఎం కేసీఆర్ ఆ బహిరంగ సభలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో సభను భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సభ కోసం స్థలం పరిశీలించేందుకు మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు నేడు పోచంపాడ్‌కు వచ్చి పరిశీలించనున్నారు. స్థలంతో పాటు సీఎం కేసీఆర్ ఎక్కడెక్కడ తిరుగుతారో ఆ ప్రాంతాలను పరిశీలిస్తారు. హెలిప్యాడ్‌తో పాటు వాహనాలు ఆపే స్థలాలను పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో మంత్రి హరీష్‌రావు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. శంకుస్థాపన ప్రాజెక్టు వద్ద చేస్తే బహిరంగ సభను గతంలో పుష్కరాల సందర్భంగా వాహనాలు నిలిపేందుకు వినియోగించిన ప్రాంతంలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఆ ప్రాంతంలో 25 ఎకరాల స్థలం ఉండటంతో దానినే ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆ ప్రాంతం చుట్టుపక్కల కూడా కొంత స్థలం ఉండటం వల్ల దాన్ని చదును చేసి సభకు అనుకూలంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలుస్తుంది. ఎస్సారెస్పీ నిర్మించినప్పటి నుంచి ప్రతీ సంవత్సరం ఒకేరీతిలో వరదలు రాకపోవడం కొన్నిసార్లు ప్రాజెక్టు నిండకపోవడం వల్ల సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. పలు దఫాలు ఎస్సారెస్పీ ఇంజనీర్లతో, నిపుణులతో చర్చలు జరిపిన తర్వాతనే ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు తెలుస్తుంది. ప్రతి సంవత్సరం కాళేశ్వరం నుంచి 500 టీఎంసీల నీటి వరకు వృథాగా గోదావరి ద్వారా వెళ్లి సముద్రంలో కలుస్తోంది. త్రివేణి సంగమం అయిన మానేరు, గోదావరి, ప్రాణహిత ఈ మూడు నదులు కాళేశ్వరం వద్ద కలుస్తాయి. గోదావరి, మానేరుకు వరద రాకున్నా ఒక ప్రాణహిత నదీ ద్వారానే 350 టీఎంసీల వరకు వరద నీరు వచ్చి గోదావరిలో ప్రతీ సంవత్సరం చేరుతుంది. మహారాష్ట్రలోని పెనుగంగ, వార్దా నదులు కలిసి కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా పరిధిలోని సిర్పూర్ మండలం వద్ద రెండు నదులు కలుస్తాయి. అక్కడి నుంచి ఆ నది ప్రాణహితగా మారి ప్రవహిస్తుంది. మహారాష్ట్రలోని అడవుల్లో ప్రతి సంవత్సరం భారీ వర్షాలు పడటం వల్లనే ప్రాణహిత నదికి ఈ వరదలు వస్తున్నాయి. ఏ సంవత్సరం కూడా 300 టీఎంసీల నీళ్లకు తక్కువగా వరద రాలేదు. కాళేశ్వరం కింది భాగంలో ఇంద్రావతి నదీ కూడా మహారాష్ట్ర, ఛత్తీష్‌ఘడ్ నుంచి వచ్చే అక్కడే కలుస్తుండటంతో ప్రతియేటా వందలాది టీఎంసీల నీళ్ల సముద్రంలో కలుస్తున్నాయి. ఈ నీటిని సద్వినియోగం చేసుకునేందుకే ప్రాజెక్టుల రీడిజైన్ పేరున సీఎం కేసీఆర్ కాళేశ్వర పథకాన్ని చేపట్టారు. ఆ పథకం ద్వారా మల్లన్నసాగర్ వరకు తీసుకువచ్చి నిజాంసాగర్‌ను నింపే విధంగా డిజైన్ చేశారు. దానితో పాటు ఇంకా ఎక్కువగా నీటి ప్రవాహం అక్కడ ఉండటంతో ఈ ఎస్సారెస్పీ పునర్జీవ పథకానికి సీఎం శ్రీకారం చుడుతున్నారు. ఈ పథకం పైప్‌లైన్ ద్వారా, విద్యుత్‌పై ఆధారపడి ఉండటం వల్ల త్వరగా నిర్మాణం చేస్తే నిర్ణయించిన విధంగా ఆయకట్టుకు తాగు, సాగునీరు అందే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ అంతా శస్యశామలం అయ్యే అవకాశం ఉంది. రైతులు ఇప్పటికే పనులు ఎప్పుడెప్పుడు చేపడతారా.? అని ఎదురు చూస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వర్షించని మేఘం..

ముందుకు సాగని హరితహారం !

- **ఎండిపోతున్న నాటిన మొక్కలు**
- **వర్షాలు లేక మరికొన్ని చోట్ల గుంతలు తవ్వి వదిలేసిన వైనం**



కామారెడ్డి మొక్కలు నాటేందుకు తవ్వి వదిలేసిన గుంతలు

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని వర్షం దెబ్బతీస్తుంది. సీజన్ మొదట్లో వర్షాలు కురవడంతో హరితహారం కార్యక్రమం కింద అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటుతూ వచ్చారు. కొన్ని రోజులుగా జిల్లాలో వర్షం జాడ లేకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొన్ని చోట్ల నర్సరీల్లోనే మొక్కలు వాడిపోతున్నాయి. మొక్కలు నాటేందుకు గుంతలు తీసినా, వర్షాలు లేకపోవడంతో అలాగే వదిలేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు హరితహారంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. జిల్లాలో మూడో విడత హరితహారం కింద 1.35 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటివరకు 86 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. వర్షాలు లేకపోవడంతో్ జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకుంటామో లేదోనని అధికారుల్లోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

● 15 రోజులుగా జాడ లేని వర్షం..

కామారెడ్డి జిల్లాలో 15 రోజులుగా చినుకు జాడ లేకుండా పోయింది. వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం లేదు. గత సంవత్సరం జూలై చివరి వారం ఆగస్టులో వర్షాలు కురవడంతో రైతులు విస్తారంగా పంటలు సాగు చేయడమే కాకుండా ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సారి అప్పుడప్పుడు చెదరుమదురు వర్షాలే తప్ప జిల్లాలో ఇప్పటికీ భారీ వర్షాలు కురిసిన జాడ లేదు. 15 రోజుల నుంచి చినుకు జాడే కనిపించడం లేదు. ఫలితంగా వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మూడో విడత హరితహారం కింద నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొన్ని చోట్ల మొక్కలను నాటేందుకు గుంతలు తీసి సిద్ధం చేసుకున్నా వర్షాలు లేకపోవడంతో వదిలేస్తున్నారు. వర్షాలు కురిసిన అనంతరం మొక్కలను నాటాలని, అప్పటివరకు కార్యక్రమాన్ని నిలిపేయాలని అధికారులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతో వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. వరుణుడు ఎప్పటికి కరుణించేనో మరి.

● లక్ష్యంలో సగం పూర్తి..

రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్ర తిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందుకు కోట్లాది నిధులు ఖర్చు చేస్తోంది. ఇలా రెండు విడతలుగా హరిహారం కార్యక్రమం చేపడుతూ వచ్చారు. ఈ యేడు మూడవ విడత కింద కామారెడ్డి జిల్లాలో 1.35 కోట్ల మొక్కలను నాటాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని 20 రోజుల క్రితం జిల్లాలో ప్రారంభించారు. వర్షాలు అడపదడపగా పడుతుండడంతో మొక్కలు నాటుకునే అవకాశం ఉంటుందని ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటుతూ వచ్చారు. లక్ష్యంలో సగానికిపైగా మొక్కలను అధికారులు నాటించారు. కానీ 15 రోజులుగా జిల్లాలో చిరుజల్లులు లేకపోవడంతో నాటిన మొక్కలు కాస్త ఎండిపోతున్నాయి. మరి కొన్ని చోట్ల నాటిన మొక్కలకు ట్రీగార్డ్లను ఏర్పాటు చేయకపోవడంతో పశువులు తినేస్తున్నాయి. ఇలా హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలను రక్షణ లేకుండా పోతుంది. వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆపేసినట్లు తెలుస్తుంది.

● ఉపాధిహామీకి హరితహారం అనుసంధానం..

హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటేందుకు, నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకథంతో హరితహారం కార్యక్రమాన్ని అనుసంధానం చేసింది. ఇందులో భాగంగా ఉపాధిహామీ కూలీలతో గుంతలను తీయించడం, మొక్కలను నాటించడం, నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాటు చేయడం, నీరు పోయడం వంటి పనులను అప్పగించారు. వర్షాభావ పరిస్థితులతో ఈ ఉపాధిహామీ అనుసంధానం హరితహారం మొక్కలకు కొద్ది మేలు చేకూర్చినట్లు అయింది. నాటిన మొక్కలకు కూలీల చేత నీరు పోయించడమే కాకుండా పర్యావేక్షణ చేయించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో వాటర్ ట్యాంకుకు రూ.500ల వరకు ఇచ్చి మొక్కలను కాపాడే ప్రయత్నం చేశారు. అదే విధంగా అధికారులు సైతం మొక్కలను కాపాడేందుకు పలు ప్రయాత్నాలు చేస్తున్నారు.

హామీలకే పరిమితం.. బయోమెట్రిక్ విధానం

ఎల్లారెడ్డి టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల్లో పారదర్శకతను తీసుకొచ్చి నిబంధనలు ఉల్లంఘించకుండా బయోమెట్రిక్ విధానంతో చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీ.. అమలుకు నోచుకోలేకపోతోంది. ఉపాధ్యాయులు తమ విధులపై నిర్లక్ష్యం చేయకుండా బయోమెట్రిక్ విధానంలో చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొదట అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలని భావించినా నిర్వాహణ భారంతో మొదటి విడత కింద కేవలం ఉన్నత పాఠశాలల్లోనే ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి జిల్లాలోని 184 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలను అమర్చడం, గదుల్లో సీసీ కెమెరాలు బిగించడం వంటి చర్యలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినా.. అవి ఆచరణకు నోచుకోకుండానే పోయాయి.

● జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇలా..

కామారెడ్డి జిల్లాలో మొత్తం 1062 పాఠశాలలు ఉండగా అందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 702, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 131, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 184, మిగతావి కేజీబీవీ, మోడల్ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో సుమారుగా లక్షమంది విద్యార్థులు 1వ తరగతి నుండి 9వ తరగతివరకు విద్యనభ్యసిస్తున్నారు. వీటిల్లో సుమారుగా 4వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అయితే ఈ బయోమెట్రిక్ విధానం పూర్తి స్థాయిలో అమలు చేస్తే పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు శాతం పెరుగుతుందని భావిస్తున్నారు.

బయోమెట్రిక్ విధానం అమలైతే ఇలా..

బయోమెట్రిక్ విధానంతో ఉపాధ్యాయుల హాజరు నమోదు ప్రక్రియ ప్రారంభమైతే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు బిగింపు కానున్నాయి. ఇప్పటికే ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2019 ఉన్నత పాఠశాలల్లో యంత్రాల బిగింపు కోసం రూ.10కోట్లు మంజూరయ్యాయి. దీంతో ఉపాధ్యాయుల వేలి ముద్రలు సేకరించి బయోమెట్రిక్‌కు ఉపయోగపడే కార్డులను అందజేయనున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చేటప్పుడు సాయంత్రం పూట వెళ్ళేటప్పుడు ఈ బయోమెట్రిక్‌లో తమ హాజరు నమోదు చేసుకోవాలి. ఉపాధ్యాయులు విధులకు ఆలస్యంగా వస్తే రెండుసార్లు అవకాశం ఇచ్చి మూడోసారి కూడా ఆలస్యంగా వస్తే క్యాజువల్ లీవ్ (సీఎల్) పడేలా ప్రత్యేక సాఫ్ట్‌వేరును రూపొందించారు. అయితే ఇంతకుముందు సెలవు లెటర్ ఇచ్చి రిజిస్టర్‌లో పెట్టి ఎవరైనా అధికారులు తనిఖీకి వస్తే అప్పటికప్పుడు తేదీ వేసి సీఎల్ పెట్టేవారని తిరిగి మరుసటి రోజు వచ్చి సంతకాలు పెట్టేవారనీ, కొంతమంది ఉపాధ్యాయులు ఏకంగా 'నువ్వొకరోజు.. నేనొకరోజు' అంటూ వంతులావారిగా విధులకు ఎగనామం పెట్టేవారనే ఆరోపణలు ఉండేవి. బయోమెట్రిక్ అమల్లోకి వస్తే ఇలాంటి వాటికి చెక్ పెట్టే అవకాశముంది.

● ఉపాధ్యాయుల హాజరుశాతంపై పర్యవేక్షణ..

మారుమూల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బయోమెట్రిక్‌తో చెక్ పడనుంది. దీంతో కొంతమంది ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు హాజరుకాలేక సమయపాలన పాటించడం లేదని వస్తున్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఇకపై అలాంటి ఆరోపణలకు తావునివ్వకుండా విధుల నిర్వహణ, తరగతి గదుల్లో భోదన , హాజరుశాతం తదితర అంశాల పట్ల పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం బయోమెట్రిక్ విధానానికి మొగ్గు చూపినా లోపం ఎక్కడ జరిగిందోగానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. బయోమెట్రిక్ విధానం అమలు విషయంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని జిల్లా విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఈ విద్యాసంవత్సరం ఆరంభం నుండే మొదటి విడతలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమే అయినా ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని పేర్కొంటున్నాయి. బయోమెట్రిక్ విధానాన్ని మొదట్లో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించిన నేపథ్యంలో ఈ విధానం అమలు విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

'సింగూరు జలాలు విడుదల చేసేంత వరకూ ఉద్యమిస్తాం'

రుద్రూరు: సింగూరు జలాలు నిజామాబాద్ జిల్లా రైతుల హక్కు అని, సింగూరు జలాలను విడుదల చేసేంత వరకూ ఉద్యమిస్తామని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండల కేంద్రంలో వర్ని, రుద్రూరు, కోటగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టుకు సింగూరు జలాల విడుదల అంశంలో ఉమ్మడి జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న పోచారం మాటలు చెప్పడం తప్ప ఆచరణలో చేసి చూపడంలో విఫలమవుతున్నారన్నారు. సింగూరు జలాలను నిజాంసాగర్‌కు విడుదల చేయిస్తానన్న హామీని సభలకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. సింగూరులో 8టీఎంసీల వాటా ఉన్నప్పటికీ ఎందుకు విడుదల చయడంలేదని ఆయన ప్రశ్నించారు. నీటిని తీసుకోవడంలో మంత్రి అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇది రైతులపై వివక్షేనని ఆయన మండిపడ్డారు. వర్షాలు కురవక, సాగర్‌లో నీరులేక ఆయకట్టు కింద వరినాట్లు వేసుకున్న రైతులు పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం కానున్నాయని, భవిష్యత్‌లో రైతులు ఎలాంటి అఘయిత్యాలకు పాల్పడినా జిల్లా మంత్రి, ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కూనిపూర్ రాజిరెడ్డి, బాన్సువాడ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాణంపల్లి శంకర్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కర్లంసాయిరెడ్డి, స్థానిక సర్పంచ్ ఇందూరిచంద్రశేఖర్, నాయకులు భారీ, వెంకట్‌గౌడ్, బర్లసాయిలు, కుర్లెపుగంగాధర్, కార్తీక్, పార్వతిప్రవీణ్, శంకర్‌పటేల్, సుదర్శన్, తోటసంగయ్య, తోటఅరుణ్, నారాయణరావుపటేల్, సైకిల్‌ముజీబ్, అడపసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి - సంగారెడ్డి జిల్లాల జలవిద్యుత్ కేంద్రాల డీఈగా శ్రీకాంత్

నిజాంసాగర్: కామారెడ్డి-సంగారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, సింగూరు హైడ్రోపవర్‌స్టేషన్ (జలవిద్యుత్‌కేంద్రం) డీఈగా శ్రీకాంత్‌ను నియమిస్తు విద్యుత్ సౌధ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొన్నేళ్లుగా జల విద్యుత్ కేంద్ర ఏడీఈగా పనిచేసిన శ్రీకాంత్‌కు పదోన్నతి లభించడంతో నిజాంసాగర్, సింగూరు హైడ్రోపవర్‌స్టేషన్ డీఈగా నియమించారు. ఆయన నిజాంసాగర్ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ సింగూరు కేంద్రాన్ని కూడా పర్యవేక్షిస్తారు. నిజాంసాగర్ ఏడీఈగా ఎవ్వరిని నియమించలేదు. ఇన్‌చార్జి ఏడీఈగా ఏఈ శ్రీచంద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. డీఈ శ్రీకాంత్ నిజాంసాగర్ మండలం సింగీతం వాస్తవ్యుడు.

ఒక్కటైన ప్రేమజంట


రుద్రూరు: మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన నారోజిశ్రీకాంత్, రుద్రూరు జేఎన్‌సీకాలనీకి చెందిన మౌనిక గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. ఇటీవలే పెద్దలు ఒప్పుకోకపోవడంతో వీరి కులం వేరు కావడంతో వివాహం చేసుకునేందుకు హైదరాబాద్‌కు పారిపోయారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులు తమ పెళ్లి చేస్తామని తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. తర్వాత శ్రీకాంత్ కుటుంబ సభ్యులు మౌనిక కులం వేరు కావడంతో పెళ్లికి నిరాకరించారు. దీంతో సోమవారం మౌనిక తల్లితో కలిసి నారోజిశ్రీకాంత్ ఇంటి ఎదుట నిరసన చేపట్టింది. శ్రీకాంత్‌తో పెళ్లి చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగింది. మంగళవారం విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువురి కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. శ్రీకాంత్ మైనర్ కావడంతో రెండు సంవత్సరాల వరకు పెళ్లికి ఆగాలని ఇందుకోసం సీఐ శేఖర్‌రెడ్డి, ఎస్సైలు అనిల్‌రెడ్డి, అంజయ్య సమక్షంలో ఒప్పందపత్రం రాయించారు. తల్లిభాగ్యశ్రీ మాట్లాడుతూ తమ కూతురును కులం తక్కువని పెళ్లికి శ్రీకాంత్ తల్లిదండ్రులు నిరాకరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించింది. ఈ కార్యక్రమంలో బంగారుసాయిలు, అశోక్‌కాంబ్లే, బి.రాములు, బి.లక్ష్మణ్, తదితరులున్నారు.














రైతు సమాచారం

గ్లైరిసిడియా మొక్కల పెంపకం..

సేంద్రియ వ్యవసాయానికి ఊతం



పొలం గట్లపై పెరిగిన గ్లైరిసిడియా చెట్లు

ఆర్మూర్‌రూరల్: పంటల సాగులో రసాయనిక ఎరువులు తగ్గించాలని, సేంద్రియ ఎరువులను వాడాలని వ్యవసాయాధికారులు కొంతకాలంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ రైతులు సాంప్రదాయ పద్ధతులలోనే వ్యవసాయం చేస్తున్నారు. కొంత మంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలో సేంద్రియ వ్యవసాయ వైపు మొగ్గుచూపుతున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రయోజనకారిగా గ్లైరిసిడియా మొక్కలను నాటాలని అధికారులు సూచిస్తున్నారు. పరంపరగత్ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా క్లస్టర్‌లను ఎంపిక చేసి ఒక్కో క్లస్టర్‌కు మూడు మండలాలకు కలిపి వంద మంది రైతులను ఎంపిక చేసి వారిచే గ్లైరిసిడియ మొక్కలను నాటిస్తున్నారు. ఒక్కొక్క రైతుకు ఎకరానికి 160మొక్కలను అందజేస్తున్నారు. గ్లైరిసిడియ మొక్కలను విరివిగా నాటితే

వీటి ఆకులను పచ్చిరొట్ట ఎరువుగా వాడుకోవచ్చు. ప్రభుత్వం గొర్రెలు, మేకలకు దాణాగా గ్లైరిసిడియా మొక్కలను పెంచాలని ఆదేశించింది. గొల్ల, కుర్మ, యాదవ సంఘాల సభ్యులకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను అందజేస్తోంది. వీటి పెంపకానికి తప్పనిసరిగా గ్లైరిసిడియా మొక్కలు నాటాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఆకులు పాడిపశువులకు పశుగ్రాసంగా కూడా పని చేస్తుంది. ఈ జాతీ మొక్కలకు తెలుగులో మాద్రి అని పిలుస్తారు. ఇవి ప్రధానంగా జీవకంచె మొక్కలుగా పిలువబడుతాయి. వ్యవసాయ క్షేత్రంలో గట్లపై భూమి హద్దుల్లో నాటడం వల్ల చేనుకు కంచెలాగా పని చేస్తోంది. ఈ మొక్కలు పొదల మాదిరిగా ఉండి ఆకు కరివేపాకు ఆకారంలో ఉంటాయి. లేత గులాబీ రంగులో నవంబర్ నెలలో పూలు వస్తాయి. జూన్, జూలై నెలలో మొక్కలు నాటితే జనవరి, ఫిబ్రవరి నెలలో కాయలు వస్తాయి. ఎండిన కాయల నుంచి విత్తనాలను సేకరించి ఒక రోజు నీటిలో నానబెట్టి మళ్లీ విత్తనాలుగా వాడుకోవచ్చు.

మొక్కలతో భూమి సారవంతం..

గ్లైరిసిడియా మొక్కలు పొలం గట్లపై నాటడం వల్ల పెరిగిన చెట్లు రసాయనిక ఎరువులకు ధీటుగా నత్రజని బాస్వరం పోటాషియం పోషకాల స్థాయిని భూమిలో పెంచుతాయి. వీటి లేత కొమ్మలను కత్తిరించి భూమిలో వేయడం వల్ల ఎరువుగా ఉపయోగపడుతాయి. స్థానిక వాతావరణాలకు అనుగుణంగా పెరిగే గ్లైరిసిడియా మొక్కలు సేంద్రీయ వ్యవసాయానికి ఉపయోగపడుతాయి.



పచ్చిరొట్టగా వినియోగం..

గ్లైరిసిడియా ఆకులు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది. పచ్చిరొట్ట ఎరువుగా వాడడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బానాన్ని పెంచుతుంది. భూమిలో తేమను నిలుపుకునే శక్తిని పెంచుకుంటోంది. ఈ చెట్టు బెరడు ఎలుకలకు విషపు ఎరగా వాడుకుని ఎలుకల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చుని వ్యవసాయాధికారి సూచిస్తున్నారు. ఇంతేకాకుండా వీటి ఆకుల రసాయలను కీటక నాశని కరిగా పని చేస్తుంది. ఈ ఆకులు నత్రజని, బాస్వరం, పోటాషియాన్ని అందజేస్తాయి. బహుళ ప్రయోజనకారిగా ఉండే గ్లైరిసిడియా మొక్కలను నాటడానికి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

150 మొక్కలు నాటాం..



గత సంవత్సరం గ్లైరిసిడియా మొక్కలు 150 వరకు నాటాము. ఏపుగా ఎదిగాయి. ఈ ఖరీప్‌లో గ్లైరిసిడియా కొమ్మలను, ఆకులను పచ్చిరొట్ట ఎరువులుగా వాడం. రసాయనిక ఎరువుల కంటే చాలా బాగా పనిచేస్తుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. గ్లైరిసిడియ చెట్లు పశువులకు దాణగా కూడా పనిచేస్తాయి.

- కల్లెం మోహన్‌రెడ్డి , రైతు ఆలూర్

భూమి సారవంతమవుతోంది..



గ్లైరిసిడియా మొక్కలు నాటి వీటి ఆకులను భూమిలో వేయడం వల్ల రసాయనిక ఎరువులకు దీటుగా సేంద్రియ ఎరువులను అందిస్తుంది. దీని ద్వారా భూమి సారావంతం అవుతుంది. భూమి క్రమక్షయం నిరోధిస్తుంది. పంటకు కంచెలుగా కూడా రైతులకు ఉపయోగంగా ఉంటుంది. అన్ని విధాలుగా మేలు చేస్తుంది.

- వి.గోపి, వ్యవసాయాధికారి



వంతెన కోసం వేసిన మెయిన్ ఫిల్లర్లు

జర దేఖో

వంతెన.. ఇంతేనా?

- ఉమ్మెడవద్ద కొనసా..గుతున్న హైలెవల్ వంతెన నిర్మాణం
- ఫిల్లర్లకే పరిమితం, మరి కొన్ని పునాదులకే..
- నెలాఖరుతో ముగియనున్న గడువు

నందిపేట : నిజామాబాద్- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలను మరింత దగ్గర చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం గోదావరి నదిపై తలపెట్టిన హైలెవల్ వంతెన నిర్మాణంపనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరుతో గడువు ముగుస్తున్నప్పటికీ పనుల్లో మాత్రం తీవ్ర జాప్యం జరగుతోంది. పిల్లర్లకే పరిమితమైంది. అందులో కొన్ని పిల్లర్లు పునాదుల స్థాయిలోనే ఉండిపోయాయి. ఇప్పటికీ రోడ్డు పనులు చేపట్టలేకపోయారు. కనీసం భూసేకరణ కూడ చేయలేరు. వర్షాకాలం కనుక గోదావరి వరద ఉధృతి పెరిగితె వంతెన పనులు అంతే ఇక. వాతావరణం సహకరిస్తున్నప్పుడు బ్రిడ్జి నిర్మాణం పనులు ముమ్మరంగా చేయాలని ఆయా జిల్లాల ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వర్ మండలం పంచగుడి(ప్రస్తుతం నిర్మల్ జిల్లా), నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం చౌడమ్మ కొండూర్ గ్రామాలను అనుసంధానం చేస్తూ గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 110 కోట్లు కేటాయించింది. ఆదిలాబాద్ ఆర్ అండ్‌బీ శాఖ ఆద్వర్యంలో 18 మాసాల్లో పూర్తి చేస్తామని టెండర్ల ద్వారా దక్కించుకున్న బీవిఆర్‌ఎస్ కంపెణీ ఫిబ్రవరి 10న అగ్రిమెంట్ చేసుకుంది. ఆగష్టు నెలాఖరుతో గడువు ముగుస్తున్నా పనుల్లో మాత్రం వేగం పెరగడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. సుమారు 520 మీటర్ల పొడవునా వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందులో 40 మీటర్లకు ఒకటి చొప్పున 12 మెయిన్ పిల్లర్లకు గాను 10 పిల్లర్లు మాత్రమే నిర్మించారు. అవి కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. మరో రెండు పిల్లర్ల నిర్మాణం ఇప్పటికీ పునాది స్థాయిలో ఉండిపోయాయి. వీటి నిర్మాణం కోసం గోదావరి రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల బాబ్లీ ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల కావడంతో గోదావరి వరద ఉధృతి పెరిగి అది కాస్త తెగిపోయింది. దీంతో నేరుగా రాకపోకలు బంద్ అయినాయి. అదే తడవుగా పనులు కూడా నిలిపేశారు. అంతే కాకుండా గడువు సమీపిస్తున్నా నేటికి వంతెన నుంచి చౌడమ్మ కొండూర్ మీదుగా నందిపేట వరకు రోడ్డు మార్గం పనులు చేపట్టలేకపోయారు. సర్వే ద్వారా హద్దులు గుర్తించిన అధికారులు కల్వర్టులు వేయలేదు, కనీసం భూ సేకరణ చేయలేదనే విమర్శలు ఉన్నాయి. వర్షాలు కురిస్తే గోదావరి నదిలో వరద ఉధృతి పెరిగితే వంతెన నిర్మాణం పనులు ఇక లేనట్లే. వాతావరణం సహరించినప్పుడు పనులు వేగిరం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గడువు ముగిసినా పనులు ముమ్మరంగా చేయించేలా సంబందిత కాంట్రాక్టర్‌పై అధికారులు ఒత్తిడి తేవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం..

గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో రెండు జిల్లాల ప్రజలు ప్రయాణించడానికి మళ్లీ నాటు పడవలనే ఉపయోగిస్తున్నారు. నది దాటే సమయంలో బాబ్లీ నీరు విడుదల కావడంతో ప్రజలు ప్రయాణించే నాటు పడవ సుమారు అర కిలో మీటరు దూరం వరకు కొట్టుకుపోయింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జరుగలేదు. అధిక వర్షాలు కురుస్తే ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతోంది.



అసంపూర్తి ఉన్న పనులు

హరితవనం.. రక్షకభట నిలయం!

ఆదర్శంగా నిలుస్తున్న సదాశివనగర్ పోలీస్ స్టేషన్

సదాశివనగర్ రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతానికి కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. పోలీసు స్టేషన్ ఆవరణలో గత రెండు సంవత్సరాలుగా హరితహారంలో 800ల మొక్కలు నాటి వాటిని బిందుసేద్యం ఏర్పాటు చేసి రక్షణ చేపట్టడంతో చెట్లు మంచిగా ఎదిగి పోలీసు స్టేషన్‌కు పచ్చని అందాన్ని తెచ్చిపెట్టాయి. పోలీసు స్టేషన్ చుట్టూ, ముందు భాగంలో వేప, ఉసిరి, బాదం, సపోట,అల్లనేరేడు, జామ చేట్లతో పాటు అందాలనిచ్చే రకరకాల చెట్లను నాటి పెంచడంతో జాతీయ రహదారికి ఆనుకొని ఉండి రోడ్డునా పోయే వారికి పచ్చదనం అంటే సదాశివనగర్ పోలీసు స్టేషన్ ఔరా అనిపించేలా చెట్లు పెంచుతున్న ఎస్సై, సిబ్బందిని చూసే ప్రతిఒక్కరు అభినందించక తప్పదు. ప్రభుత్వం హరితహారం పేరట ప్రతి గ్రామానికి 40వేల మొక్కలు నాటాలని ఒత్తిడి తెస్తు, 40వేల మొక్కలు నాటినట్లు కాకీ లెక్కలు చూయించే ఎన్‌ఆర్‌ఈజీఎస్, హరితహారం ప్రత్యేకాధికారులు సదాశివనగర్ పోలీసు స్టేషన్ అవరణలో నాటి పెంచుతున్న మొక్కలను చూసి అయినా తమ పద్ధతి మార్చుకోని గ్రామానికి కొన్ని మొక్కలు నాటి రక్షించినట్లయితే తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తున్న హరితహారం తప్పక విజయవంతం అవుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, పాఠశాలల్లో హరితహారాన్ని నిర్వహిస్తున్న తీరును చూసి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే హరితహారం మరింత విజయవంతం అవడానికి వీలు ఏర్పడుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. గతంలో నాటిన 800ల మొక్కల ను పెంచుతూ ఈ సంవత్సరం నూతనంగా పోలీసుస్టేషన్ అవరణలో వంద మామిడి, టేకు, వేప మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యత ఎస్సై నాగరాజు చెపట్టడంతో పోలీసు స్టేషన్‌కు మరింత హరితశోభ సంతరించుకుంటుంది. ఇదే కాకుండా పోలీసు స్టేషన్ అవరణ చుట్టూ పూల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తూ స్టేషన్ వెనుకభాగంలో ఉన్న ఖాళీస్థలంలో మంచి గార్డెన్ ఏర్పాటు చేస్తున్నారు. సంవత్సర కాలంలో వీటి సంరక్షణ చేపట్టి స్టేషన్‌కు కొత్త అందాలను తెచ్చిపెడతామని సిబ్బంది ప్రతినభూని పెంపకం చేపడుతున్నారు.



ఆదర్శం

పోలీస్ స్టేషన్ ఆవరణలో పచ్చదనం



మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎస్సై సిబ్బంది

పోలీస్ స్టేషన్‌ను హరితహారానికి ప్రతీకగా నిలుపుతాం..



హరితహారం అంటే సదాశివనగర్ పోలీసు స్టేషనే అని గుర్తుండేలా మొక్కలు పెంచి పచ్చదనాన్ని ఏర్పాటు చేస్తాం. ఇందు కోసం గత సంవత్సరంలో నాటిన మొక్కలు కాకుండా ఈ సంవత్సరం వంద మొక్కలు నాటాం. వీటితో పాటు సుందరమైన గార్డెన్, చుట్టూ పూల మొక్కలు పెంచి సదాశివనగర్ పోలీసు స్టేషన్‌కు కొత్త అందాలను సృష్టిస్తాం. గత సంవత్సరం నాటిన మొక్కలు మంచిగా ఎదగడంతో స్టేషన్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరు వాటి నీడన సేదతీరుతున్నారు.

- నాగరాజు, ఎస్సై సదాశివనగర్

బాన్సువాడ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు

స్పెషల్ స్టోరీ



- గాడిన పెట్టేందుకు మంత్రి పోచారం దిద్దుబాటు చర్యలు
- బాన్సువాడ పట్టణ సుందరీకరణే లక్ష్యంగా ముందుకు
- గ్రామపంచాయతీపై ఆర్డీవోకు అదనపు బాధ్యతలు

బాన్సువాడ : కామారెడ్డి జిల్లాలోనే మేజర్ గ్రామపంచాయతీగా బాన్సువాడ పట్టణ గ్రామపంచాయతీ పేరు సాధించింది. గ్రామపంచాయతి సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలం కావడంతో, గ్రామపంచాయతీ నిధులు ఇష్టారీతన ఖర్చు చేయడంతో పట్టణం అంతా పారిశుధ్యం, మురికి నీరు ప్రవాహం, విద్యుత్ దీపాలు లేక అంధకారంలో కాలనీలు ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలతో బాన్సువాడ పట్టణం కొట్టుమిట్టాడుతుంది. పై సమస్యలను ఆంధ్రజ్యోతి గత కోన్ని రోజులుగా వార్తలను ప్రచురితం చేసిన సంగతి పాఠకులకు విధితమే. బాన్సువాడ గ్రామపంచాయతిపై వచ్చిన కథనాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గ్రామ పంచాయతి పనితీరుపై సర్పంచ్ పాలకవర్గసభ్యులు, అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా గ్రామపంచాయతీకి సంభందించిన నిధులను కేవలం పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుకే వినియోగించాలే తప్పా ఇతరాత్ర సమస్యల పరిష్కారానికి ఉపయోగించడం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్డు సభ్యులు కొంతమంది తెలిపారు. అంతే కాకుండా గ్రామ పంచాయతి పనితీరు ప్రజలకు వ్యతిరేఖంగా ఉందని, ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని, చర్చలు కూడా చేసినట్లు తెలుస్తుంది. మంత్రి పోచారం పాలకవర్గ సభ్యులపై, అధికారుల పనితీరుపై మండిపడ్డట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ పంచాయతి పూర్తి నిధులు అభివృద్ధి వైపే పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుపై నిధులు ఖర్చుచేసే విధంగా గ్రామపంచాయతిపై బాన్సువాడ ఆర్డీవోకు అదనపు బాధ్యతలు మంత్రి పోచారం అప్పజెప్పినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. దీంతో గ్రామ పంచాయతి ద్వారా ఎలాంటి నిదులు మంజూరు చేయాలన్నా, ఖర్చు చేయాలన్న వార్డు సభ్యుల తీర్మాణంతో పాటు సర్పంచ్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లిన తర్వాతనే పనులను ప్రారంభించాలని, అనంతరం నిధులను విడుదల చేయడం జరుగుతుంది. బాన్సువాడ పట్టణ సుందరీకరణపై మంత్రి పోచారం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు పాలకవర్గసభ్యులు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలో ప్రజలు దుర్వాసనతో కానీ, మురికి నీరు ప్రవాహంతో కానీ, అంధాకారంలో కానీ ఎలాంటి సమస్యలు లేకుండా పరిశుభ్రమైన వార్డులుగా రూపుదిద్దుకునే విధంగా గ్రామపంచాయతి వార్డుసభ్యులు కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వార్డు సభ్యులకు సూచించారు. పట్టణంలో చెత్తాచెదారం పేరుకపోయి, దోమలు, ఈగలు వ్యాపించి ప్రజలు వర్షాకాలం దృష్ట్యా జ్వరాల భారీన పడకుండా బాన్సువాడ మండల శివారులో 2 ఎకరాలస్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తాచెదారాన్ని అందులో వేసేందుకు పనులను సైతం ప్రారంభించారు. గ్రామ పంచాయతికి సంభందించిన 14వ ఆర్థిక సంఘం నిధులను పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాల కోరకే ఉపయోగించాలే తప్పా ఇతరాత్ర పనులకు ఉపయోగించరాదని ఆధేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ పని తీరుపై ఎప్పటిక ప్పుడు ఆర్డీవో రాజేశ్వర్ నివేదికలను అందజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గ్రామపంచాయతికి సంభందించిన ఎలాంటి పనులైనా సరే ఆర్డీవో ఆదేశాలతోనే చేపట్టాలని వార్డు సభ్యులకు సూచించినట్లు సమాచారం. ఏది ఏమైనా బాన్సువాడ మేజర్ గ్రామపంచాయతీని సుందరీకరణ చేసి జిల్లాతోపాటు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు మంత్రి పోచారం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ప్రజాసమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్కరు పాటు పడి తక్షణమే స్పందిస్తు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తే ఫలితం ఉంటుందని అప్పుడే ప్రజలు గెలిపించినందుకైన తమ లక్ష్యం నెరవేరుతుందని వార్డు సభ్యులకు మంత్రి పోచారం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FORUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK One Mall 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA MOVIEPLEX - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas **మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00**

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas **ప్రతిమ ఎ/సి - కరీంనగర్** | SVC Cinemas **కృష్ణ కళామందిర్ - జనగాం** | SVC Cinemas **శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం** Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మీ - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మినరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా


మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC Cinemas మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
BIG Cinemas ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
BIG Cinemas శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC Cinemas సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
BVK MULTIPLEX ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN SHAH SHAHENSHAH షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

శుక్రవారం నుండి:

BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
SSV సినీపార్క్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC Cinemas దేవి 70 ఎ/సి - జనగాం
SVC Cinemas రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

శుక్రవారం నుండి

వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజి - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హాలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆంధ్రజ్యోతి

16 6

బాల్కొండ

నిజామాబాద్ । బుధవారం 2 ఆగస్టు 2017

బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో.. కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

అంక్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో సమస్యల తిష్ట

● శిథిలావస్థకు చేరిన పాఠశాల గదులు ● గదుల పైకప్పు నుంచి ఊడి పడుతున్న పెచ్చులు ● పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన అంక్సాపూర్ ప్రాథమిక పాఠశాల భవనం ఇదే..




తరగతి గదుల పైకప్పు స్లాబ్ పెచ్చులూడిన దృశ్యం

వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు, కొన్నేళ్ల నుంచి శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రస్తుతం ఐదు తరగతులను మూడు గదులలోనే విద్యాబోధన చేస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సుమారు వందమందికి పైగా ఉన్న విద్యార్థులు గత్యంతరం లేక శిథిలావస్థకు చేరిన తరగతి గదులలోనే చదువు నేర్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. వర్షంనీరు తరగతి గదులలోనే గోడలనుంచి కారుతూ పగుళ్ల ఏర్పడి గదుల పైకప్పు స్లాబ్ నుంచి సిమెంట్ పెచ్చులూడుతూ ప్రమాదకరంగా మారింది. దీంతో వర్షకాలం ముగిసేంత వరకు తరగతి గదులలో విద్యార్థులు భయం, భయంతో చదువు కొనసాగించే పరిస్థితి ఉంది. 5 తరగతులు సుమారు వందమంది విద్యార్తులు బేంచిలు లేకపోవడంతో నేల పైనే కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారు.

పాఠశాలకు గదులను నిర్మించారు.. వృథాగా వదిలేశారు..

ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థకు చేరడంతో గత మూడేళ్ల క్రితం ఇతర ప్రాంతంలో రెండు గదులతో కొత్తగా పాఠశాల భవనాన్ని నిర్మించి వదిలేశారు. దీంతో ప్రస్తుతం పాఠశాల భవనం అసాంఘీక కార్యకలపాలకు అడ్డగా మారింది. పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూర్ ట్యాంక్, మరుగుదొడ్లు, కుళాయిలను దుండగులు పగుల గొట్టారు. వరండ హాల్‌లోని రాళ్లు కుంగిపోయి ఉంది. ఇక్కడి పాఠశాలకు అదనంగా మరో మూడు గదులను నిర్మించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రస్తుతం కొన సాగిస్తున్న పాఠశాలను ఇక్కడి తరలించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి..



శిథిలావస్థకు చేరిన తరగతి గదుల పైకప్పు నుంచి అప్పుడప్పుడు పెచ్చులూడుతున్నాయి. అ సమయంలో భయమేస్తోంది. ఒక్కోసారి పెచ్చులు విద్యార్థుల మీద పడిన సందర్భాలున్నాయి. వర్షం పడుతున్నప్పుడు గొడల నుంచి నీళ్ల కారుతూ గదులలో నీళ్ల నిలిచి ఉండటంతో చదువు కోలేకపోతున్నాం. తమకు కొత్తగా నిర్మించిన పాఠశాలలోనే చదువు చెప్పాలి.

- ఎం.శైలజ, 5వ తరగతి

కొత్తగా నిర్మించిన పాఠశాల భవనంలోకి మార్చాలి..



ప్రస్తుతం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్న పాఠశాలను కొత్తగా నిర్మించిన పాఠశాలకు మార్చి ప్రస్తుతం ఉన్న రెండు గదులే కాకుండా మరో మూడు అదనపు గదులను నిర్మించి ,విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేస్తూ విద్యాబోధన చేస్తే బాగుంటుంది.

- రాజేందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు, అంక్సాపూర్

ఇంటర్వ్యూ

లాటరీ పద్ధతిలో మరిన్ని గొర్రెల యూనిట్లు



సంతోష్‌రెడ్డి,
మండల పశువైద్యాధికారి, వేల్పూర్

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ సబ్సిడీ గొర్రెల పంపిణీ కోసం ఎంత మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ?

వెటర్నరీ డాక్టర్: మండలంలో లాటరీ పద్దతి ద్వారా గొర్రెల కోసం 543 మంది లబ్ధిదారులను ఎంపిక చేశాం.

ఆంధ్రజ్యోతి:ఇప్పటి వరకు ఎంతమందికి గొర్రెలను పంపిణీ చేశారు. ?

వెటర్నరీ డాక్టర్:లక్కోరలో 12 మందికి ,పడిగెల, మోతె, కొత్తపల్లి (ఎన్), వేల్పూర్‌లో 16 మంది చొప్పున , వెంకటాపూర్‌లో 12 మందికి, సాహెబ్‌పేట్‌లో 9 మంది లబ్ధిదారులకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి:ప్రస్తుతం గ్రామానికి ఎన్ని గొర్రెల యూనిట్లకు అందజేస్తున్నారు. ?

వెటర్నరీ డాక్టర్: ప్రస్తుతం ప్రతి గ్రామంలో 16 మంది చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: 16మందికంటే ఎక్కువగా ఉన్న గ్రామాలలలో ఏ విధంగా గొర్రెలను అందజేశారు?

వెటర్నరీ డాక్టర్: మండలంలో 16 మందికంటే ఎక్కువ ఉన్న గ్రామాలలో రెండో విడతయూనిట్లను పంపిణీ చేస్తాం.

ఆంద్రజ్యోతి: గొర్రెల లబ్ధిదారులకు ఎలాంటి సూచనాలిస్తు న్నారు. ?

వెటర్నరీ డాక్టర్: లబ్ధిదారులు గొర్రెలను తీసుకున్న తర్వాత వాటికి ఎలాంటి మందులు ఏఏ సమయాల్లో వేయాలి. అవి ఎదుగుదలకు ఎలాంటి మేత పెట్టాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

- వేల్పూర్

లెన్స్ స్టోరీ

తవ్వారు.. వదిలేశారు..!



మిషన్ భగీరథ పనుల్లో భాగంగా సాహెబ్‌పేట్ గ్రామంలో గాంధీ విగ్రహం సమీపంలో వాటర్ పైపులైన్ కోసం రోడ్డు పక్కనే గుంతను తవ్వి వదిలేశారు. పైపులైన్ బిగించి నెలలు గడుస్తున్నప్పటికి ఆ గుంతను పూడ్చడం మరిచారు. మండల కేంద్రానికి వెళ్లేందుకు నిత్యం ఈ రోడ్డు గుండానే ప్రయాణికులు వెళ్తు వస్తుంటారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు, ఆగుంతను పూడ్చి వేయాలని గ్రామస్థులు ప్రయాణికులు కోరుతున్నారు.

- వేల్పూర్

'కాకతీయ కాలువ లీకేజీ నీటిని విడుదల చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న శైలేందర్

కమ్మర్‌పల్లి: శ్రీరాంసాగర్ కాకతీయ కాలువ ద్వార లీకేజి నీటిని విడుదలచేసి రైతులను ఆదుకోవాలని కాగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి యెనుగందుల శైలేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉప్లూర్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురవక నాట్లు వేసే సమయం దాటిపోతు కాకతీయ కాలువ ఆయకట్టు రైతులు అల్లాడుతుంటే కాకతీయ కాలువ లీకేజీ నీటికోసం ఎదురుచూస్తున్నా పాలకపక్షం నాయకులు ఎంతమాత్రపట్టనట్లు వ్యవహిచడం సరకాదన్నారు. కేవలం కొన్ని గంటలు మాత్రమే లీకేజీ నీటిని విడుదల చేసి తిరిగి నిలిపివేయడం రైతుల ఆశలపై నీల్లు చల్లినట్లైయిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అప్పటి స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి కాకతీయ కాలువ నీటిని మోటార్ల ద్వార తోడుకునే అవకాశం కల్పిస్తు రైతులు అడగక ముందే వరినాట్ల సమాయానికి కాకతీయ కాలువ లీకేజీ నీటిని అందించిన సందర్భాంలను ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్ట్ సామర్థ్యం డెడ్‌స్టోరేజికి చేరినా లీకేజీ నీటిని అందిస్తు రైతులను ఆదుకున్నారని అన్నారు. ప్రస్తుతం వర్షాలు లేక వరినామళ్లు రంగుమారి ముదురుతున్న తరుణంలో ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ముల రవిందర్, సీనియర్ నాయకులు చింకుంట శ్రీనివాస్, వెల్మల రాజగంగన్న, వి రాజగంగారాం, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమృద్ధిగా వర్షాలు కురవాలని వానదేవుడికి పూజలు

బాల్కొండ: వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో గ్రామస్తులు వరుణదేవుడికి పూజలు చేశారు. కర్రకు కప్ప, వేపకొమ్మలను కట్టి ఇంటింటికీ కప్ప కప్ప కావుడ.... వాన పడు దేవుడా అంటూ తిరుగుతూ పూజలు చేశారు. ప్రతీ ఒక్కరు వాన కురవాలని కోరుకుంటూ వరుణదేవున్ని పూజించారు. వర్షాకాలం ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్నా వరుణుడు కరుణించకపోవడంతో గ్రామస్థులు ఈ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



కప్ప కావిడితో ఇంటింటికీ తిరుగుతున్న గ్రామస్థులు

మోర్తాడ్ మండలానికి లక్ష టేకు స్టంపులు



టేకు స్టంపులను పంపిణీ చేస్తున్న అధికారులు

మోర్తాడ్: హరితాహారంలో భాగంగా మోర్తాడ్ మండలానికి 1 లక్ష టేకు స్టంపులు వచ్చాయని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ టేకు స్టంపులను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేస్తామని అన్నారు. వ్యవసాయధారులు వారి వ్యవసాయ భూముల గట్ల పైన నాటుకోవాలని తెలిపారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ మండల అధికారులను సంప్రదించాలని కోరారు. ఇట్టి స్టంపుల్లో 40 వేలు ఏర్గట్ల మండలానికి, 60 వేలు మోర్తాడ్ మండలానికి కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో నర్సయ్య, ఏవో లావణ్య, ఏఈవో గంగాధర్, స్నేహ, కీర్తన, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అరవింద్, సాగర్, మజురాణి, వెంకటేష్ పాల్గొన్నారు.

10వ తేదీ వరకు ఇంటర్ అడ్మిషన్లకు గడువు

భీమ్‌గల్ : బీమ్‌గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10వ తేదీ వరకు ఇంటర్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ చిరంజీవి తెలిపారు. అర్హులైన విద్యార్థులు, ఆసక్తి వున్నవారు. 10వ తేదీలోగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
బాల్కొండ
17 6
నిజామాబాద్ । బుధవారం 2 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

నేడు మంత్రి హరీష్‌రావు రాక

మెండోరా: ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పోచంపాడ్ వద్ద 1050 కోట్లతో చేపట్టనున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవనం పథకం (రివర్స్ పంపింగ్) శంకుస్థాపన బహిరంగ సభ కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భంగా బుధవారం ప్రాజెక్ట్‌ను పరిశీలించడానికి మంత్రి హరీష్‌రావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి మధ్యాహ్నం 3 గంటలకు పోచంపాడ్‌కు వస్తున్నట్లు తెరాస మండల పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ తెలిపారు. పరిశీలన అనంతరం అధికారులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

‘రైతుల గోడు పట్టించుకోని ప్రభుత్వం’

మెండోర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోడు విన్నవించినప్పటికీ ఒక్కసారి కూడా రైతుల బాధ పట్టించుకోవడం లేదని మండల కాంగ్రెస్ నాయకులు రైతులు అన్నారు. లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలనీ మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ లిఫ్ట్ ను పరిశీలించారు. లక్ష్మీ కాలువ డిస్ట్రిబ్యూటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు, ఆయకట్టు రైతులు ఎస్సారెస్పీ ఈఈ రామారావు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ లక్ష్మీ కాలువ ఎత్తిపోతలను గత కొన్ని నెలల కింద ట్రయల్ రన్ నిర్వహించారని, ప్రస్తుతం అదే మాదిరిగా మళ్లీ ఎత్తిపోతల ద్వారా నీటిని ఆయకట్టుకు అందించాలని ప్రాజెక్టు అధికారులను కోరారు. గత రెండు వారాల నుంచి వర్షాలు కురావకపోవడం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ నాయకులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నాగంపేట ముత్తెన్న , బుస్సాపూర్ శ్రీను, రెంజర్ల గంగారెడ్డి, రైతులు ఏలేటి శ్రీనివాస్, గోపిడి గంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సాయన్న, శ్రీనివాస్, మల్లయ్య, అశోక్, గంగారెడ్డి, పాల్గొన్నారు.



లక్ష్మీ లిఫ్ట్‌ను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన లక్ష్మీలిఫ్ట్ ద్వారా నీటి విడుదల చేయాలని ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ ముత్తెన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బాల్కొండ, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీ లిఫ్ట్‌ను సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి నిర్మించ తలపెట్టిన లిఫ్ట్‌ను తెరాస ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1045 అడుగుల వద్ద సాగు నీటి వినియోగం కోసం లిఫ్ట్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రాజెక్టు ఆధారంగా సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా నీటి విడుదల చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి లిఫ్ట్ ద్వారా నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ట్రయల్‌రన్ చేసి కాలువలకు నీటి విడుదల చేపడితే చెరువులు, కుంటలు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరినాట్లకు నీరందక ముదిరిపోయే పరిస్థితి నెలకొందని, కొన్ని చోట్ల వేసిన పొలాలు బీళ్లుగా మారుతున్నాయని అన్నారు. పాలకులు, అధికారులు వెంటనే నీటి విడదల చేయాలని, లేని యెడల రైతులతో కలసి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు బద్దం నడ్పన్న, మాజీ సర్పంచ్ పృద్వీ, కల్లు స్వామి, చిన్నారెడ్డి, క్యాతం గంగారెడ్డి, ఏలేటి శ్రీనివాస్, గంగారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఆర్మూర్ అర్బన్: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, అధికారుల వరుస వైఫల్యాల కారణంగా గతంలో గ్రూఫ్2, కానిస్టేబుల్ , ప్రస్తుతం నిర్వహించిన గురుకుల పాఠశాలలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని టెట్ పరీక్షలలో కనీస వసతులు కల్పించలేదని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్సీ చైర్మన్‌కు పదవి నుంచి తొలగించాలని అలాగే విద్యార్థుల సమస్యల కోసం 30 యాక్ట్‌ను తొలగించాలని, పీజీ విధానాన్ని అమలు చేయాలని, ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మెమోరాండంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి కే. శ్రీనివాస్, రమేష్; తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఏర్గట్ల: మండల కేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కును టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన మెరుగు చిన్న భూమన్నకు 30 వేల రూపాయల చెక్కును స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం అందజేశారు. భూమన్న ఆరోగ్యరీత్యా హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించుకోగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరి ఇప్పించినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ళ లింగారెడ్డి, ఎంపీటీసీలు జక్కని సంధ్యారాణి, అంజయ్య,గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు రాజారపు సహదేవ్,వీడీసీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు దండెవోయిన సాయన్న, మండల పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్, అంజిరెడ్డి, ప్రభాకర్, జైనోద్దీన్, దొబ్బల రాజేష్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

‘తల్లి పాలే శిశువులకు అమృతం’

కమ్మర్‌పల్లి: శిశువులకు తల్లి పాలు అమృతంతో సమానమని ప్రతి తల్లి తన బిడ్డకు పాలు పట్టాలని చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్‌వైజర్ చింత సత్యనారాయణ అన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని కోనాసముందర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లులు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత, పాలలో పోషకవిలువలు తదితర అంశాలపై ఆవగాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతాడని, పై పాలు వాడరాదు.అరోగ్యందృష్ట్య తల్లిపాలు తప్పనిసరి పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ గుండ మోహన్, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహకులు, ఏఎన్ఎం అమృత, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

మానాలలో ఈత మొక్కల పరిశీలన

కమ్మర్‌పల్లి: హరితహారం ఫథకంలో భాగంగా మానాల గ్రామ గౌడ కుల సంఘాల సభ్యులకు పంపిణీ చేయగా నాటిన ఈ తమొక్కలను మండల ప్రత్యేక అధికారి వెంకటి రవీందర్, ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ అర్చన మంగళవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన గౌడ కుల సంఘ సబ్యులకు 12 వేల ఈతమొక్కలు సరఫరాకాగా మానాల గ్రామ సమీపంలో తమకు కేటాయించిన సంఘ స్థలంలో, చెరువు కట్టల అంచున, గుట్టల ప్రాంతంలో ఈత మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుండగా అధికారులు సందర్శించి పరిశీలించారు. గుంతలు లోతుగా తవ్వాలని నాటిన ఈతమొక్కలను సంరక్షించుకుంటే గీతకార్మికులకు ఉపాధి దొరుకుతుందని ప్రత్యేక అధికారి సూచించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ పిసరి తుకారాం, మాజీ సర్పంచ్ బుర్ర నారాయణ గౌడ్, సుదర్శన్‌గౌడ్, ధనుంజేయ్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, ఫీల్ట్‌అసిస్టెంట్ రాజు గౌడ కుల సంఘ సభ్యులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన అల్లెం శ్రావ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. శ్రావ్యకు రూ. 30 వేలు మంజూరు కాగా, పార్టీ కార్యాలయం వద్ద చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, కో-ఆప్టెడ్ సభ్యుడు షాహిద్, పట్టణశాఖ అధ్యక్షుడు లింగా గౌడ్, బాలరాజేశ్వర్, మైనార్టీ ఉపాధ్యక్షుడు యునుస్, వార్డు సభ్యులు వాహబ్, తొపారం గంగాధర్, సాయిరాజ్ యాదవ్, బాలయ్య, రాజేంధర్, మల్లేష్ యాదవ్, అబ్దుల్ రావూఫ్, అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

‘కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి’

ఆర్మూర్ అర్బన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వం చోరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మందకుమార్ అన్నారు. ఆర్మూర్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుని నుంచి జాతీయ అధ్యక్షుని వరకు వర్గీకరణకు మద్దతు తెలిపి కట్టుబడి ఉన్నామని పలు సార్లు వాఖ్యానించారని గుర్తు చేశారు. వర్గీకరణ కు ప్రధాన మంత్రి సైతం సానుకూలంగా ఉన్నారని ఉపప్రదాన మంత్రి వెంకయ్య నాయుడు హామీ ఇచ్చారని తెలిపారన్నారు. బిల్లు ఆమోదించే వరకు మాదిగలు అప్రమత్తంగా ఉంటూ జాతీయ కమిటీ కార్యచరణను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ జిల్లా ఇన్‌చార్జి మైలారం బాలు, భోజన్న, దినేష్, రాజేందర్ పాల్గొన్నారు.

‘చంద్రమోహన్ సేవలు అభినందనీయం’

ఏర్గట్ల: సహకార బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన జి చంద్రమోహన్ సేవలు అభినందనీయమని డీసీసీబీ డైరెక్టర్ సోమ చిన్న గంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సహకార బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తున్న జి చంద్రశేఖర్ బదిలీపై ఆర్మూర్ బ్రాంచి 2కు ఇన్‌చార్జ్ మేనేజర్‌గా ట్రాన్స్‌ఫర్ కావడంతో సహకార బాంక్ ఆధ్వర్యంలో వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మాట్లాడుతూ క్లర్క్, క్యాషియర్, అసిస్టెంట్ మేనేజర్‌గా 5 సంవత్సరాలు ఖాతాధారులకు అందుబాటులో ఉంటూ విశేషమైన సేవలు అందిచారని కొనియాడారు. అనంతరం సొసైటీ, బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, సొసైటీ చైర్మన్ నేరెళ్ల లింగారెడ్డి, మేనేజర్ సందీప్‌శర్మ, కార్యదర్శిస్వామి, రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.



మేనేజర్‌ను సన్మానిస్తున్న సహకార బ్యాంక్ సిబ్బంది

4 నుంచి తెలంగాణ టెన్నికాయిట్ రాష్ట్ర స్థాయి పోటీలు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు మోతె రామాగౌడ్

బాల్కొండ: తెలంగాణ మూడో అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల టెన్నికాయిట్ పోటీలు బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 4 నుంచి 6 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అద్యక్షుడు మోతె రామాగౌడ్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా టెన్నికాయిట్ సంఘం ఆద్వర్యంలో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని అన్నారు. తెలంగాణలోని 31 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని క్రీడాసూర్తిని చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, సర్పంచ్ తౌటు గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతయ్య, మండల కో-ఆప్టెడ్ సభ్యుడు షాహిద్, టీఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు లింగాగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ రాము, గడ్డం సాయన్న, వార్డు సభ్యుడు వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘బాలకార్మికులను చేర్చుకుంటే చర్యలు తప్పవు’

బాల్కొండ: గ్రామాల్లో బాల కార్మికులను పనుల్లో చేర్చుకుంటే కఠిన చర్యలు తప్పవని ముప్కాల్ ఎస్ఐ విజయ్‌నారాయణ్ హెచ్చరించారు. మంగళవారం ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో బాలకార్మి కులను పనిలో ఉంచుకున్నట్లు సమాచారం రావడంతో ఎంఈవో రాజేశ్వర్‌తో కలసి యజమానులతో సమావేశం నిర్వహించారు. పనుల్లో బాలలను పెట్టుకోవద్దని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామంలో నలుగురు బాలకార్మికులను గుర్తించినట్లు ఎంఈవో రాజేశ్వర్ తెలిపారు. బాల కార్మికులను పనిలో ఉంచుకోమని యజమానులు తీర్మాణం చేయించారు. నలుగురు బాల కార్మికులను స్థానిక పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్తెమ్మముత్తెన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి రాజేంధర్, సీఆర్పీ సతీష్, ఎస్ఎంసీ చైర్మన్ సాయిలు, గంగాధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



బాలకార్మికులతో ఎంఈవో

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ------ : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లైజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లైజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్‌ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?


హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాపికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింద పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ కవిత



రైల్వే మంత్రికి సమస్యలను వివరిస్తున్న ఎంపీ కవిత

ఇందూరు: నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, రైళ్లను పొడగించాలని ఎంపీ కవిత రైల్వే మంత్రి సురేష్‌ప్రభును కలిసి విన్నవించారు. మంగళవారం ఢిల్లీలోని రైల్వే మంత్రి నివాసంలో ఎంపీ కవిత కలిసి పలు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిజామాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలోని అర్సపల్లిలో రోడ్ ఓవర్ బ్రిడ్జిని, నవీపేటలో మరో రోడ్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో సోలార్ పవర్‌ప్లాంట్ స్టేషన్‌ను ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ప్రస్తుతం కరీంనగర్ మార్గంలోనున్న అంక్సాపూర్ స్టేషన్ పేరును పడిగెల్ స్టేషన్‌గా మార్చాలని కోరారు. నవీపేట రైల్వేస్టేషన్‌లో రైలు, ఫ్లాట్‌ఫారానికి మధ్యనున్న గ్యాప్‌ను పూరించాలని కోరారు. కరీంనగర్, తిరుపతి మధ్య నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలును జగిత్యాల వరకు పొడగించాలన్నారు. అలాగే నిజామాబాద్, ముంబాయి మధ్య నడుస్తున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌ను జగిత్యాల వరకు పొడగించాలన్నారు. వరంగల్, షిర్డీ వయా జగిత్యాల్, నిజామాబాద్ మీదుగా షిర్డీ వరకు కొత్త రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్లలో సౌకర్యాలు మెరుగుపర్చాలని రైల్వేమంత్రికి విజ్ఞప్తి చేశారు.

భారీగా తగ్గిన వంటగ్యాస్ ధర

నిజామాబాద్ అర్బన్: ఎల్‌పీజీ వంట గ్యాస్ ధరలు ఆగస్టు 1వ తేదీ నుంచి భారీగా తగ్గినట్లు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ ఎం.రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాయితీపై గృహ వినియోగదారులకు అందించే సిలిండర్ ధర 634 రూపాయల నుంచి 592 రూపాయల 50 పైసలకు తగ్గిందన్నారు. జీఎస్టీ ప్రభావంతో సబ్సిడీ వంటగ్యాస్ ధర 41 రూపాయి 50 పైసలు తగ్గిందన్నారు. వినియోగదారులు గ్యాస్ సిలిండర్‌ను ఏజన్సీల దగ్గరకు వెళ్లి తీసుకుంటే 19 రూపాయలు తగ్గించి 573 రూపాయలు చెల్లించాలని సూచించారు. గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు ధరలు ఎక్కువగా వసూలు చేస్తే తమకు సమాచారం అందజేయాలని ఆయన కోరారు.

'చైనా ఉత్పత్తులు, రాఖీలను బహిష్కరించాలి'

నిజామాబాద్ కల్చరల్: భారతదేశంపై చైనా చేస్తున్న దాడులకు నిరసనగా అక్కడి నుంచి ఉత్పత్తి అవుతున్న వస్తువులు, రాఖీలను బహిష్కరించాలని హిందూ జనజాగృతి సంస్థ నిరసన తెలిపింది. మంగళవారం రాఖీ షాపుల వెంబడి తిరుగుతూ చైనా ఉత్పత్తులను బహిష్కరించాలని సమితి ప్రతినిధులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సమితి సమన్వయకుడు తుకారాం మాట్లాడుతూ, భారతదేశంలో చైనా ఉత్పత్తులకు పెద్ద డిమాండ్ ఉందని, దానిని విస్మరించి ఆ దేశం కయ్యానికి కాలు దువ్వడం దురదృష్టకరమన్నారు. చైనా ఉత్పత్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. శివసేన అధ్యక్షుడు హరి, ప్రభుచారి, సురేష్‌బాబు, భీమరాజు, రవికృష్ణ, శంకర్‌చారి, యాదగిరి, సతీష్‌చారి, లావణ్య, పద్మ, శరత్‌చంద్ర, రాజు, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీని విజయవంతంగా నిర్వహించాలి

● రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్ తదితరులు

కామారెడ్డి: దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా జిల్లాల కలెక్టర్లు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజ వీడియో కాన్ఫరెన్స్‌లో అదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, దసరా పండుగ సందర్భంగా మొదటి రోజు పండుగ ప్రారంభం నుంచి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మొత్తం తొమ్మిది రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాల్సివుంటుందన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం గైడ్‌లైన్స్ ప్రకారం నిర్ణీత పద్ధతిలో జరగాలని సూచించారు. ఆహార భద్రత కార్డుదారులకు చీరల పంపిణీ ద్వారా లబ్ది చేకూర్చాలన్నారు. 18 సంవత్సరాలు నిండి, ఆహార భద్రత కార్డు కలిగినవారు ఇందుకు అర్హులవుతారన్నారు. స్టాక్‌ను భద్రపరిచేందుకు సరైన గొడౌన్ వసతి కల్పించుకోవాలని ఆమె సూచించారు. నిల్వ చేసే గొడౌన్లలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ లేకుండా వైరింగ్‌ను చెక్ చేయించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా చూడాలని ఆదేశించారు. పంపిణీకి వార్డులు, గ్రామాల్లో సరైన చోటును ఎంపికచేసుకోవాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పంపిణీలో భాగంగా ఒకే డిజైన్ చీరలు ఒకే దగ్గర పంపిణీ చేయకుండా, ఒకే యూనిఫారంలా కాకుండా జాగ్రత్తపడాలన్నారు. ఒక ప్రాంతంలో వివిధ డిజైన్ల చీరలు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. రాష్ట్ర మైన్స్ పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ, ఆహారభద్రత కార్డు కలిగినవారందరికీ బతుకమ్మ చీరలను అందజేయాలన్నారు. కార్డు లేనివారు ఎవరైనా ఉన్నట్లయితే మిగిలిన చీరలను ఒక పద్ధతి ప్రకారం అందజేయాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, రిజిస్టర్లలో పేర్లను సరిచూసుకోవాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, రేషన్ డీలర్లతో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించాలన్నారు. పట్టణాల్లో మెప్మా సంఘాల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో మహిళా సంఘాలు క్రియాశీలకంగా పనిచేసేలా చూసుకోవాలన్నారు. తొమ్మిది రోజుల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిచేసుకోవాలన్నారు. మున్సిపల్ వార్డు, మండల, గ్రామ కమిటీల ద్వారా ఆహార భద్రత కార్డుదారులను ఎంపిక చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్లను కోరారు. చేనేత గురించి మాట్లాడుతూ, అగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని, జిల్లాలో వివిధ కార్యక్రమాలు, ర్యాలీలను చేపట్టాలని కోరారు. కాకతాళీయంగా సోమవారం వచ్చిన చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ సందర్భాల్లో బహుమతుల రూపంలో హేండ్‌లూమ్స్, స్కార్ఫ్‌లు, గిఫ్ట్‌లు వినియోగించడం ద్వారా చేనేత పరిశ్రమకు ఇతోధికంగా సహాయం చేసినవారమవుతామని పేర్కొన్నారు. ఆరోజు హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, ర్యాలీలు, నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రైవేటు సెక్టార్లలో చేనేతను వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, రద్దీ కూడళ్లలో చేనేత స్టాల్స్‌ను ఏర్పాటుచేయడంలో తగిన చొరవ చూపాలని అన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాల స్థాయి నుంచి మొత్తం 35 మందికి గౌరవం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ జిల్లా అధికారులతో సమావేశమై మాట్లాడారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో రేషన్‌షాపులను పరిశీలించి, ఆహార భద్రత కార్డుదారుల ఎంపిక ప్రక్రియ సరిచూసుకోవాలన్నారు. అవసరమైనచోట వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీలు అలాట్‌మెంట్ చూసుకోవాలని కోరారు. చీరల పంపిణీలో అవకతవకలు జరుగకుండా, ఎలాంటి ఫీడ్‌బ్యాక్ లేకుండా జాగ్రత్త వహించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సత్తయ్య, కామారెడ్డి ఆర్డీవో శ్రీను, డీఎస్‌వో రమేష్, ఇండస్ట్రీస్ డీఎం శ్రీనివాస్, డీఆర్‌డీఏ ఏపీవో సాయన్న, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి గంగుబాయి, డీఎంసీ మెప్మా శ్రీధర్‌రెడ్డి, డీఆర్‌డీఏ డీపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తపాలా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్‌డేట్ సెంటర్‌ను కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్తికేయ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్ అప్‌డేట్ నమోదుదారునికి అప్‌డేట్ చేసిన ఆధార్‌ను సీపీ అందజేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని 66 పోస్టాఫీసుల్లో ఆధార్ అప్‌డేట్ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, వీటిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ సీనియర్ సూపరింటెండెంట్ సుచిస్మిత స్వెయిన్ కోరారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ప్రారంభించిన లేబర్ రైటింగ్ కాంపిటేషన్ దాయి అత్కర్ గురించి వివరించారు. అన్ని వయసులవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, ఆగస్టు 15వ తేదీలోగా అభ్యర్థులు ఉత్తరాలను ది చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్‌కు పంపించాలన్నారు. నేషనల్ లెవెల్‌లో ఉత్తమంగా ఉన్న ఉత్తరాలను ఎంపిక చేసి, అక్టోబరు 2వ తేదీన సబర్మతి ఆశ్రమంలో ప్రదర్శించి, బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీపీకి ఫొటోతో కూడిన మైస్టాంప్‌ను అందజేశారు. మైస్టాంప్ సేవల ద్వారా ఎవరైనా మూడొందల రూపాయలు చెల్లించి తమ ఫొటోతో స్టాంప్ పొందే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆధార్ అప్‌డేట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సీపీ

ఆపరేషన్ ముస్కాన్‌లో 21 మందిపై కేసులు నమోదు

ఖిల్లా: పోలీస్ శాఖలో నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా వీధి బాలలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నవారిని, బాలకార్మికులుగా మార్చి పనిచేయిస్తున్నవారిని గుర్తించి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. అందులో భాగంగా జూలై 10 నుంచి 31వ తేదీ వరకు మొత్తం 116 మంది పిల్లలను గుర్తించి, వారు పనిచేస్తున్న 21 మంది యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ డివిజన్ల పరిధిలోని స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, కేసులు నమోదు చేశామన్నారు. ఇందులో నేపాల్ ప్రాంతానికి చెందిన ఒకరు, మహారాష్ట్రకు చెందిన తొమ్మిదిమంది, తెలంగాణ రాష్ట్రానికి చెందిన తొంభైఎనిమిదిమంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు, పశ్చిమ్‌బెంగాల్‌కు చెందిన ఒకరు, జార్ఖండ్‌కు చెందిన ఒకరు, కర్నాటకకు చెందిన ఒకరిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. మొత్తం 78 మంది బాలకార్మికులు, 28 మంది వీధిబాలలు, భిక్షాటనలో పెట్టబడినవారు పదిమంది ఉన్నారన్నారు. బాలకార్మికులతో పనులు చేయిస్తున్న యజమానులపై డయల్ 100కు గానీ, 9490618000 నెంబర్‌కు గానీ సమాచారం అందజేయాలన్నారు.

'ప్రశంసనీయమైనది.. ఒంటరి తనానికి ఓదార్పుయాత్ర'

నిజామాబాద్ కల్చరల్ : అనాథలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి యువత చేయూతనందించే ఉద్దేశంతో చేపట్టిన ఒంటరితనానికి ఓదార్పుయాత్ర ప్రశంసనీయమైనదని నెహ్రూ యువ కేంద్ర ప్రచారకర్త రాంచందర్ అన్నారు. మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో నెహ్రూ యువకేంద్రం, ఇందూరు యువత అసోసియేష్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంటరితనానికి ఓదార్పు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు. సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇందూరు యువత ప్రతినిధులు సాయిబాబా, వినయ్‌కుమార్, భాస్కర్‌చారి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై మాదిగ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంఎస్ఎఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ విప్లవ్ మాదిగ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలన్నారు. ఆగస్టు 9న ఎస్సీ వర్గీకరణపై జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి,11న విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రణీత్, నాయకులు రమేశ్, వినయ్, బబ్లు, సాయికిరణ్ పాల్గొన్నారు.

'స్క్రీనింగ్ టెస్టుల పేరుతో ఇబ్బంది'

నిజామాబాద్ అర్బన్ : జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా మైనార్టీ గురుకులాల్లో టెట్ అర్హతతో గత రెండు నెలలుగా విధులు నిర్వహిస్తున్న తమని మళ్లీ స్క్రీనింగ్ టెస్టు పేరుతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందని, టెస్ట్‌ల పేరుతో తమను ఇబ్బంది పెట్టద్దని ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు జేసీకివినతిపత్రం అందజేశారు.

విధుల నుంచి వెళ్లాలని ఒత్తిడి తెస్తున్నారని వినతి

బాల్కొండ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న నన్ను ఉద్యోగం వదిలి వెళ్లాలని కొందరు వ్యక్తులు, ఉన్నతాధికారుల షిఫార్సుతో వచ్చి బెదిరిస్తున్నారని బాల్కొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో పీసీఈగా పనిచేస్తున్న సయ్యద్ సాజిద్ జేసీకి వినతిపత్రం అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు ఆయనకు మద్దతు తెలిపారు.

ఉద్యమ సమితి క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడి నియామకం

ఇందూరు: తెలంగాణ ఉద్యమ సమితి క్రిస్టియన్ విభాగం నగర అధ్యక్షుడిగా నీరుడు వరప్రసాద్‌ను నియమిస్తు జిల్లా అధ్యక్షుడు కరిపే రాజు, ప్రధాన కార్యదర్శి ఈర్లశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం నగర అధ్యక్షుడిగా నియమితులైన నీరుడు వరప్రసాద్‌కు నియాకపత్రాన్ని అందజేశారు. నగర మైనార్టీ అధ్యక్షులు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఖిల్లా : నగరంలోని నాల్గో టౌన్ పరిధిలో గల గాయత్రినగర్ ప్రధాన రోడ్డుపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. 4వ టౌన్ ఎస్సై మధు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్‌కల్ గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ప్రశాంత్, ఇబ్రహీం అనే ఇద్దరు మెకానిక్‌లు పులాంగ్‌వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న టవేరా వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రశాంత్‌కు కాలు విరిగింది. ఇబ్రహీంకు తలకు బలమైన గాయాలు కావడంతో ఆయనను మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'కేసు వేయడాన్ని ఖండిస్తున్నాం'

సుభాష్‌నగర్ : కేసీఆర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని కేసు వేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలంగాణ పవర్ డిప్లోమా అసోసియేషన్ సర్కిల్ సెక్రెటరీ తోట రాజశేఖర్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని పవర్ హౌజ్ కాంపౌండ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. హైకోర్టు కేసును కొట్టివేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లేకుండా అందరిని పర్మినెంట్‌గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, శ్రీనివాస్, హైమద్, దుర్గాప్రసాద్, నదీంఅలీ, ప్రశాంత్‌రెడ్డి, భాస్కర్, సాయిలు, కిశోర్, అమరేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

'ప్రత్యేక నిధులతో నగరాభివృద్ధి'

ఇందూరు : నగరాభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ప్రజలకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. మం గళవారం నగరంలోని 5వడివిజన్ పరిధిలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో మురికి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పలు డివిజన్లలో దశలవారిగా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆకుల సుజాత, 5వ డివిజన్ కార్పొరేటర్ పంచరెడ్డి నర్సూబాయి, కార్పొరేటర్‌లు సాయిరాం, చంద్రకళ, టీఆర్ఎస్ నాయకులు పంచరెడ్డి సూరి, సుజీత్‌సింగ్ ఠాకూర్, నరేందర్ గౌడ్, మాధానిశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమైనవి'


తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇందూరు: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలే శ్రేష్ఠమైనవని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు సునిత అన్నారు. మంగళవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామా బాద్ ఆధ్వర్యంలో గర్భిణులకు తల్లి పాల విశిష్ఠతపై నిర్వహించిన అవగాహన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. జయశ్రీ, కార్యదర్శి శిరీష, ప్రతినిధులు శీ తల్‌సోని, భాగ్యలక్ష్మి, సరిత, అర్చన తదితరులు పాల్గొన్నారు

'బీజేపీ చేపట్టే ఉద్యమాలకు జిల్లా ప్రజలు మద్దతివ్వాలి'

పెద్దబజార్ : భారతీయ జనతాపార్టీ చేయబోయే ఉద్యమాలకు జిల్లా ప్రజలు మద్దతివ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి వెంకట్‌రమణ అన్నారు. మంగళవారం నగరంలో గల వర్నిరోడ్‌లోని జనార్దన్‌గార్డెన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్థానాల్లో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపిస్తే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ప్రతినిధులు ప్రజా సమస్యలపై పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్నారని, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలోని ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నిర్వహిస్తే వీరి పనితీరు 3.4 స్థానాల్లో ఉందన్నారు. కమీషన్లకోసం కంట్రాక్ట్‌లకోసం వీరి కక్కుర్తి జిల్లా ప్రజలను విస్మరిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్ర


వెంకటరమణను సన్మానిస్తున్న దృశ్యం

జలు ప్రభుత్వ వైఖరిపట్ల అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ అవినీతి నిలయంగా మారిందనడానికి నిదర్శనం అన్నారు. టీయూకి అధిక నిధులు కేటాయించి అత్యుత్తమ విద్యనందించి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని బీజేపీ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేశారు. జిల్లాలోని ఇసుక మాఫియాలో కేవలం పోలీసుల పాత్ర ఉన్నట్లు మిగతవారిని విచారించకపోవడం వెనక మతలబు ఏమిటని బీజేపీ కార్యవర్గం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందన్నారు. డ్రగ్స్, గుట్కా, మట్కా, పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలకు బలి అవుతున్న నిరుద్యోగ యువతకు చేయూతనందించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, యెండల లక్ష్మీనారాయణ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, అంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, గోపాల్, బి.బాల్‌రాజ్, అమృతలత, నర్సింహారెడ్డి, గంగారెడ్డి, టక్కర్ హన్మంత్‌రెడ్డి, సుగుణ, కల్పన, యెండల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

'యుక్త వయసుపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి'


అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు కవితారెడ్డి

ఇందూరు: బాల్య దశనుంచి కౌమార దశలోకి వచ్చే సమయంలో మార్పులపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కవితారెడ్డి అన్నారు. మంగళవారం రోటరీక్లబ్, రోటరాక్ట్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కౌ మా రదశపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కౌమారదశలో బాల్య దశలో నుంచి కౌమార దశలోకి వ చ్చే సమయంలో రక్తహీనత రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం రోటరాక్ట్ క్లబ్ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు బా సప్రకాష్, రంజిత్‌సింగ్, చిలుక ప్రకాష్, ఆకుల అశోక్, విజయరావ్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయాల్లో శ్రావణమాస ప్రత్యేక పూజలు

నిజామాబాద్ కల్చరల్ : శ్రావణ మాసాన్ని పు ర స్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లోని హనుమంతుడికి అభిషేకాలు, సింధూర సమర్పణలు, ఆకుపూజ, పడి పూజలను నిర్వహించారు. అంజన్న కష్టాలను తీర్చి మాకు అండగా ఉండి ముందుకు నడిపించు తండ్రి అని వేడుకొంటు పూలు, పండ్లు సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు.హనుమాన్ ఆలయాలు సందడిగా మారాయి.

ఎస్సీ బాలికల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోగల ఎస్సీ(బీ) బాలికల వసతిగృహం అద్దె భవనంలో కొనసాగుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు పీడీఎస్‌యూ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ నగర అధ్యక్షురాలు సౌందర్య మాట్లాడుతూ హాస్టల్‌లో 280 మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నూతన భవనం ఏర్పాటు చేయాలని, అదనంగా బాత్‌రూంలు, టాయిలెట్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సరిత, అన్వేష్, నగర నాయకులు మహేందర్, ప్రవీణ్, సౌందర్య, విద్యార్థులు పాల్గొన్నారు.'



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థినులు

'కాంగ్రెస్ పార్టీపై అభియోగం మోపడం సరి కాదు'

సుభాష్‌నగర్ : న్యాయస్థానంలో కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీపై అభియోగం మోపడం సరైంది కాదని తెలంగాణ ఎలక్ట్రీసిటి ఎంప్లాయిస్ యూనియన్ 327ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు జాక్రీయా, పుడూరి గంగాధర్ అన్నారు. నగరంలోని పవర్‌హౌజ్ కాంపౌండ్‌లోని తెలంగాణ ఎలక్ట్రీసిటి ఎంప్లాయిస్ యూనియన్ 327ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 4.12.2006 సెక్షన్ 12/8 ఇండస్ట్రీయల్ యాక్టు 1947 ప్రకారం టీఈటీయూఎఫ్ చేసుకున్న ఒప్పందం ట్రెడ్ యూనియన్ ప్రకారంగా 20903 కార్మికులను విద్యుత్ సంస్థలో వివిధ కేటగిరిల కింద విలీనం చేసుకున్నారన్నారు. దీని ప్రకారంగా 29.07.2017 కార్మికులను విధుల్లోకి తీసుకోవడం జరిగిందని, ఈవిషయంలో ఎవరు కోర్టుకు వెళ్లిన చెల్లుబాటు కాదన్నవిషయం అందరికి తెలుసిందేనని అన్నారు. న్యాయస్థానానికి కాంగ్రెస్ పార్టీవారు వెళ్లినట్లు ప్రచారం చేస్తున్నారని కేసు రెండునెలల క్రితమే వేయడం జరిగిందన్నారు. కార్మికులందరు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి విద్యుత్ సంస్థలో 13 సంఘాలతో టీఈటీయూఎఫ్ ఏర్పాటు చేశామని టీఈటీయూఎఫ్‌లో టీఆర్‌వీకెఎస్ యూనియన్ లేదని ఏ రోజు కూడా టీఆర్‌వీకెఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమంలో పాల్గొనలేదన్నారు.

నగరంలో వ్యక్తి అదృశ్యం

ఖిల్లా : నగరంలోని సుభాష్‌నగర్‌కు చెందిన వేల్పూల బాల్‌రాజ్ జూలై 27వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడని 3వ టౌన్ పోలీసులకు ఆయన తండ్రి వేల్పూల మహేశ్ మంగళవారం ఫిర్యాదు చేశారు. బాల్‌రాజ్ గత 10ఏళ్లుగా కమీషన్ వ్యాపారం ఏజంట్‌గా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడని ఈ క్రమంలో చెడు సావాసం గల స్నేహితులతో కలిసి బెట్టింగులకు పాల్పడేవాడని ఆ ఫిర్యాదులో తెలిపారు. అప్పులు పెరగడంతో జూలై 27 నుంచి కనిపించకుండా పోయాడని తెలిపారు. ఆయన ఆచూకి కోసం బంధువుల ఇళ్లలో వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైశ్రీహరి తెలిపారు. ఆచూకి కోసం 9440795407, 9440795416లను సంప్రదించాలన్నారు.

భక్తి శ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం


మంగళగౌరీ చేస్తున్న మహిళలు

నిజామాబాద్ కల్చరల్ : నగరంలోని వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం సుహాసినులు భక్తి శ్రద్ధలతో మంగళగౌరీ వ్రతాన్ని నిర్వహించారు. సాయంత్రం మహిళలు సామూహిక మంగళగౌరీ వ్రతంలో ముందుగా కలశ, గణపతి, గౌరీ పూజలు చేశారు. సుహాసినిలు అమ్మవారికి సౌభాగ్యాన్ని కాపాడుమని కోరుకుంటూ నైవేద్యాలను మంగళహరతులను సమర్పించుకున్నారు. సహాయ అర్చకులు కులకర్ణి, చైర్మన్ వీరశేఖర్‌గుప్త, పాలక మండలి ప్రతినిధులు, భక్తులు తదితరులు ఉన్నారు.

కరిపె రవీందర్‌కు ఉత్తమ జిల్లా కార్యదర్శి అవార్డు

ఇందూరు : లయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జిల్లా కార్యదర్శి కరిపె రవీందర్‌కు ఉత్తమ కార్యదర్శిగా అవార్డు వరించింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవా విభాగంలో ఆయనకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఓబుల్‌రెడ్డి, బాబురావ్‌లు అవార్డును అందజేశారు. పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

‘ఓఎంఆర్ షీట్ల గల్లంతుపై వాస్తవాలు నిగ్గుతేల్చాలి’

డిచ్‌పల్లి : టీయూలో పీహెచ్‌డీ ఓఎంఆర్ షీట్ల గల్లంతుపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ కవిత ఓఎంఆర్ షీట్ల గల్లంతుపై అధికారులను ప్రశ్నించిన అధికారులు వాస్తవ నివేదికను ఎంపీకి అందజేయలేదన్నారు. ఈవిషయంలో వెంటనే వాస్తవాలు బయటకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మోహన్, రవి, సుమన్, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

డయాబెటిస్ కోసం ప్రత్యేక విభాగం



గోవర్దన్,మండల ఆయుర్వేద వైద్యుడు

ఆంధ్రజ్యోతి: ఆయుర్వేద వైద్యంలో డయాబేటిస్‌కు చికిత్స ఉందా ?

వైద్యుడు: ప్రతి గురువారం డయాబెటిస్ కోసం ఆయుర్వే ఆసుపత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. డయాబెటిస్ రోగులు ఆధార్‌కార్డుతో రావాలి.

ఆంధ్రజ్యోతి : ఆసుపత్రిలో ఏఏ రకాల మందులు ఉన్నాయి ?

వైద్యుడు: అన్ని రకాల రోగాలకు చికిత్సలు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : పంచకర్మ చికిత్స అందుబాటులో ఉందా ?

వైద్యుడు: అవసరమైన రోగులకు పంచకర్మ చికిత్సకోసం హైదరాబాద్‌కు రిఫర్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సిబ్బంది అందుబాటులో లేరనే విమర్శలు వస్తున్నాయి కదా ?

వైద్యుడు: అదేంలేదు. ఆసుపత్రి పనివేళల్లో వైద్య సిబ్బంది తప్పకుండా అందుబాటులోఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి : ఆయుర్వేద ఆసుపత్రికోసం సొంత భవనం ఏర్పాటు చేస్తున్నారా?

వైద్యుడు: సొంత భవనం కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. అన్ని రోగాలకు మందులుఉన్నాయి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-ధర్పల్లి

‘ఎమ్మెల్యేను విమర్శించడం తగదు’

సిరికొండ : నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ను ఎమ్మెల్సీ విమర్శించడం అర్థరహితమని టీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మంగళవారం సిరికొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణరెడి ,రాంరెడ్డి, నరేందర్‌రెడ్డి, రఘువాస్ మాట్లాడారు. పార్టీలో పెద్ద నాయకులే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పత్రికలకెక్కడంతో పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకోవాని వారు వారు కోరారు. చేశారు.

‘సిరిసిల్ల ఘటనపై కాంగ్రెస్ రాజకీయాలు తగవు’

డిచ్‌పల్లి: సిరిసిల్ల జిల్లాలోని నేరేళ్ల గ్రా మంలో జరిగిన ఘటనలకు ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ నాయకులు ఈ విషయంలో రాజకీయాలు చేయడం మానుకోవాలని టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు చింత మహేష్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరేళ్ల ఘటనలో బాధ్యులకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు ఓట్ల రాజకీయాల కోసం బాధితులను పరామర్శించడం అర్థరహితమన్నారు.ఈ సమావేశంలో టీఆ ర్ఎస్‌వీ నాయకులు సురేష్, గంగాధర్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బోరు బావి

● పొంచి ఉన్న ప్రమాదం.. ● ప్రమాదం జరిగితే కానీ.. స్పందించని అధికారులు..

డిచ్‌పల్లి: నోరు తెరిచిన బోరుబావుల్లో చిన్నారులు పడుతూ ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. డిచ్‌పల్లి బస్టాండ్ వద్ద నోరు తెరిచిన బోరు బావిని మూసివేయకుండా అలాగే వదిలేశారు. ప్రమాదం జరిగితే కాని అధికారులు స్పందించరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ వద్ద నిత్యం వేలా దిమంది ప్రయాణికులు చిన్నారులు వెళ్తుంటారని, ప్రమాదకరంగా ఉన్న నోరు తెరిచిన బోరుబావిని మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.



బస్టాండ్ వద్ద నోరు తెరిచి ఉన్న బోరు బావి

‘ఈఎస్ఐ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలి’



ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డులు అందజేస్తున్న వీసీ

డిచ్‌పల్లి : విశ్వవిద్యాలయంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈఎస్ఐ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని వీసీ సాంబయ్య కోరారు. మంగళవారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డులను ఆయన అందచేశారు. ఉద్యోగులు అనారోగ్యానికి గురైతే ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

‘యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం’

మోపాల్: ప్రతీ మనిషి నిత్యం యోగా చేస్తేనే ఆరోగ్యవంతంగా ఉంటారని పతంజలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు, గ్రామస్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని న్యాల్‌కల్ ప్రభుత్వ జిల్లా పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పతంజలి ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగా తప్పనిసరి చేయాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్థులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ భూమి కబ్జాపై డీపీవో విచారణ



ప్రభుత్వ భూమి కబ్జాపై వివరాలు సేకరిస్తున్న డీపీవో

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూమిని కబ్జా చేసిన నర్సయ్యపై డీపీవో కృష్ణమూర్తి గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టారని గ్రామస్థులు డీపీవోకు ఫిర్యాదు చేయడంతో వెంటనే పనులు నిలిపివేయాలని డీపీవో సర్పంచ్ రూప్‌సింగ్, కార్యదర్శి లక్ష్మీనారాయణను ఆదేశించారు. నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభిస్తే చర్యలు తప్పవని డీపీవో హెచ్చరించారు.

తాగునీటి కోసం మహిళల ధర్నా

సిరికొండ: తాగు నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిరికొండ తహసీల్ కార్యాలయం ఎదుట సిరికొండ మండలం రామడుగు గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. గ్రామంలో పది రోజుల నుంచి తాగడానికి నీళ్లు అందడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రక్షిత మంచి నీటి ట్యాంకుకు నీళ్లందించే బోరుబావులు వట్టి పోవడంతో ఈ పరిస్థితి దా పురి ంచిందని మహిళలు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తాగు నీటి సౌకర్య కల్పి ంచాలని ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుభద్ర డిమాండ్ చేశారు. మహిళల ఆందోళనకు ప్రగతి శీల మహిళ సంఘం నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల వెంట ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి ఉన్నారు.



తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

‘అందరి సహకారంతోనే హరిత తెలంగాణ’



మొక్కలు నాటుతున్న ఎంపీపీ

ధర్పల్లి: అందరి సహకారంతోనే హరిత తెలంగాణ సాధ్యమవుతుందని ఎంపీపీ ఇమ్మడిగోపి అన్నారు. మంగళవారం ఇందల్వాయి మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామంలో ఆయన హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భావితరాలకు నీటికొరత, పర్యావరణ పరిరక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదుర్గయ్య, ఎంపీటీసీ సత్తెవ్వ పాల్గొన్నారు.

‘రూరల్‌లో కాంగ్రెస్ బలంగానే ఉంది’

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల్లో, గ్రామాలలో బలంగానే ఉందని కొందరు టీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం పార్టీని వదిలివెళ్లారని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ గార్డెన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ముమ్మర ప్రచారం నిర్వహిస్తామన్నారు. టీఆర్ఎస్ నాయకుల అవాక్కులు, చవాక్కులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరేది లేదని కాంగ్రెస్ పార్టీలో ఎదిగిన నాయకులు ఎందరో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 9న యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ప్రీతమ్, ప్రవీణ్, సాగర్, వినయ్, విక్కి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌కు సన్మానం

డిచ్‌పల్లి : ఇటీవలే విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన విద్యావర్ధినిని విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థులు పుప్పాల రవి, పులి జైపాల్, శ్రీకాంత్‌లు ఘనంగా సన్మానించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికోసం ప్ర త్యేక చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోనే టీయూకి మంచి గుర్తింపు తీసుకురావాలని వారు కోరారు. అనంతరం ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణచారిని పూర్వవిద్యార్థులు అభినందించారు.

అసిస్టెంట్ కమాండెంట్‌కు బెటాలియన్‌లో సన్మానం

డిచ్‌పల్లి : 7వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేసి ఇటీవలే అ డిషనల్ కమాండెంట్‌గా పదోన్నతిపై వెళ్తున్న వెంకట్‌రమణను కమాండెంట్ సాంబయ్య, బెటాలియన్ సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ బెటాలియన్ అభ్యున్నతి కోసం అసిస్టెంట్ వెంకట్‌రాములు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు ప్రసన్నకుమార్, దేవిదాస్, సీంజీవరెడ్డి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

సిరికొండ : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.దివ్యను మంగళవారం తూంపల్లి సర్పంచ్ బూస దేవరాజ్ సన్మానించారు. సిరికొండ మండలం తూంపల్లి గ్రామ సర్పంచ్ దేవరాజ్,ఉపసర్పంచ్ శివ తదితరులు మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసి శాలువతో సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు జలాభిషేకం



గ్రామ దేవతల అభిషేకానికి గంగాజలాన్ని తీసుకొస్తున్న గ్రామస్థులు

డిచ్‌పల్లి: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పంటలకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో మండలంలోని యానంపల్లి గ్రామంలో గ్రామస్థులు గంగాజలాలతో భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ ప్రతినిధులతో పాటు గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

హలో..హలో.. ఎడపల్లి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9441036916	వ్యవసాయాధికారి	886613141	ఇరిగేషన్ ఏఈ	9440031739
ఎంపీడీవో	9989050852	పీఆర్ ఏఈ	9705965443	పశువైద్యాధికారి	9491884803
ఎస్ఐ	9440795431	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8125473450	పీహెచ్‌సీ వైద్యుడు	9550277599
		హౌసింగ్ ఏఈ	7799722933		
ఎంఈవో	9440882284	ట్రాన్స్‌కో ఏఈ	9440811628	ఐకేపీ ఏపీఎం	8790990151

మొక్కలు నాటడంలో ఇంత నిర్లక్ష్యమా?

● బొప్పాపూర్‌లో కవర్లతో నాటిన మొక్కలు

రుద్రూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన హరితహారం నీరుగారుతోంది. అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న ఉద్దేశంతో కొన్నిచోట్ల ఏకంగా మొక్కకు ఉన్న కవర్లను తీయకుండానే నాటేస్తున్నారు. ఇందుకు నిదర్శనం రుద్రూరు మండలం బొప్పాపూర్ గ్రామంలో నాటిన మొక్కలే. మొక్కను నాటడంతోపాటు, వాటిని సంరక్షించేందుకు కృషిచేయాలని చెబుతున్న అధికార యంత్రాంగం కవర్‌తోనే మొక్కను నాటితే ఎలా ఎదుగుతుందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. హరితహారం మొక్కల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై


బొప్పాపూర్‌లో కవర్‌తోనే నాటిన మొక్కలు

కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహాధర్నాకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

కోటగిరి: రుద్రూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మహాధర్నాకు కోటగిరి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సింగూరు జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు బర్ల సాయిలు మాట్లాడుతూ, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సింగూరు జలాలను విడుదల చేయకపోవడం సరికాదన్నారు. సలీమొద్దీన్, తరుణ్, నాగరాజుగౌడ్, గంగాధర్, రిటైర్డ్ ఏవో గంగాధర్, డాక్టర్ పీరయ్య, వీరేశం, రాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

'బిడ్డపుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలి'

నవీపేట: బిడ్డపుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలను తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ, ముర్రుపాలలో విటమిన్ ఏ ఉంటుందని, ఇది బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మంజుల, సుజాత, ఏఎన్ఎం జీవమ్మ, వీఏవో భానుమతి, ఆశా కార్యకర్తలు సంధ్య, అరుణ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం

వర్ని: మండలంలోని పాతవర్నిలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ని ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. మేఘన ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 355మందికి దంత పరీక్షలు నిర్వహించినట్టు లయన్స్ సభ్యులు తెలిపారు. సర్పంచ్ మేక శ్రీలక్ష్మీ, ఎంపీటీసీ నాగభూషణం, టీఆర్ఎస్ అధ్యక్షుడు మేర వీర్రాజు, లయన్స్ సభ్యులు జాస్తి శివనాగేశ్వర్‌రావు, భారత్‌గ్యాస్ నర్సయ్య, కనకరాజు, సుబ్బారావు, కృష్ణ, నర్సారెడ్డి, కేఆర్.ఠాగూర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

బోధన్ టౌన్: బోధన్ పట్టణంలోని లయన్స్ ఆసుపత్రి ఆవరణలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి, బోధన్, భవానీ సంయుక్త ఆధ్వర్యంలో సంతానలేమి వారికి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు షబానఅక్మీ, వైశాలి, మాధవీలత తదితరులు దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

'వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'

బోధన్ రూరల్: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రత్యేకాధికారిణి డాక్టర్ సరోజ అన్నారు. స్థానిక ఇందూర్ మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని పేర్కొన్నారు. ఐదు నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలకు ఈ వ్యాక్సినేషన్ కారణంగా కలిగే లాభాలు, ఆరోగ్య రక్షణ గురించి వివరించారు. ఇందూర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్‌కుమార్, వ్యాక్సినేషన్ కోఆర్డినేటర్ కరిపె రవీందర్, లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, సూర్యనారాయణ, కొసరాజు రామారావు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'నాయీ బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి'

రెంజల్: నాయీ బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి ప్రతీఒక్కరు పాటుపడాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. మండలంలోని దూపల్లిలో మంగళవారం నాయీబ్రాహ్మణ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా సంతోష్, కోశాధికారిగా నరేందర్, ఉపాధ్యక్షుడిగా సాయిబాబా, సలహాదారుగా సాయిలును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సయ్య, నారాయణ, సాయిలు, శ్రీనివాస్, నర్సింలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి'

బోధన్: ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరియని, విధుల్లో అంకితభావంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ కార్తికేయ సూచించారు. బోధన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌శర్మ మంగళవారం పదవీ విరమణ కాగా, ఆయనను సీపీ క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. బోధన్ డీఎస్పీ కార్యాలయంలో సుదీర్ఘకాలం పనిచేసిన శర్మ బోధన్ రూరల్, అర్బన్ స్టేషన్లలో సుమారు పదిహేనేళ్లపాటు పనిచేశారని, ఆయన సేవలను ఆ శాఖ ఉద్యోగులు కొనియాడారు.

'ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది'

కోటగిరి: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని జడ్పీటీసీ శంకర్ పేర్కొన్నారు. మండలంలోని హంగర్గఫారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలీహుస్సేన్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ మేరకు పలువురు నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శంకర్ మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పేర్కొన్నారు. ఉత్తమ సేవలందించినవారికే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో అత్తరుద్దీన్, ఎంఈవో నరేష్‌కుమార్, సర్పంచ్ భాస్కర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెరకు రవాణా చార్జీల చెక్కుల అందజేత

బోధన్: బోధన్ రాకాసిపేటలోని సీడీసీ కార్యాలయంలో మంగళవారం చెరకు రవాణా చార్జీల చెక్కులను టీఆర్ఎస్ నేతలు అందజేశారు. చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కేపీ.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కరీం, శరత్‌రెడ్డి ఈ చెక్కులను అందజేశారు. 2015-16 క్రషింగ్ సీజన్‌కు సంబంధించి బోధన్ కర్మాగారం మూతపడటంతో, కామారెడ్డి, మాగీ చక్కెర కర్మాగారాలకు బోధన్ ప్రాంత చెరకును తరలించారు. అప్పట్లో రవాణా చార్జీలను టీఆర్ఎస్ ప్రభుత్వం తామే చెల్లిస్తామని హామీనివ్వడంతో ఈ రవాణా చార్జీలు సుమారు 40లక్షల రూపాయలను విడుదల చేసి, రైతులకు చెక్కులను అందజేశారు. చెరకు రైతులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సింగూరు నీటిని విడుదల చేయకపోవడం సిగ్గుచేటు

● కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు


బోధన్ రూరల్: రైతుల సంక్షేమమే తమ ధ్యేయంగా చెప్పుకుంటున్న ప్రభుత్వం పంటలు ఎండుతున్నా సింగూరు నీటిని విడుదల చేయకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్ విమర్శించారు. మండలంలోని సాలూర క్యాంపులో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, సింగూరు నీటిని విడుదల చేస్తామని మంత్రి హరీష్‌రావు ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. సింగూరు నీటి విడుదలపై ప్రకటన చేయడంతో రైతులు చెరువులు, సాగర్ ఆయకట్టు కింద ఎక్కువ మొత్తంలో వరి పంటను సాగుచేశారన్నారు. గత పది రోజులుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండుముఖం పట్టాయన్నారు. సింగూరు నీటి కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తే రాజకీయ లబ్ధి కోసం ధర్నాలు చేస్తున్నారని విమర్శించడం తప్పా, చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా పంటలు ఎండుముఖం పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, రవి, చిన్న, గంగారాం, లక్ష్మణ్‌గౌడ్, శ్రీను, బిళ్ల భూమయ్య తదితరులున్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమం

సుభాష్‌నగర్ : తరచూ ప్రమాదాలకు పాల్పడుతున్న ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని ఆర్టీసీ కార్యాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో మంగళవారం శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రమాదాలు జరగకుండా బస్సులను ఏవిధంగా నడపాలని సూచనలు సలహాలు ఇచ్చారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రమాదాలకు ముఖ్యకారణం సెల్‌ఫోన్ అని డీవీఎం శరత్ ప్రసాద్ తెలిపారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు జాగ్రత్తగా బస్సులు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆనంద్, కార్యాల సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

బ్రాహ్మణ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అజయ్ సంగ్వాయ్, ఇందూరు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు

ఆంధ్రజ్యోతి: బ్రాహ్మణ కార్పొరేషన్ అందించే పథకాలను జిల్లాలో ఎలా అమలు చేస్తున్నారు ?

అధ్యక్షుడు: బ్రాహ్మణ కార్పొరేషన్ బ్రాహ్మణులకుఅందించే పథకాలను జిల్లా వ్యాప్తంగా అమలుకు కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: బ్రాహ్మణ సర్టిఫికెట్లను ఎలా పొందాలి ?

అధ్యక్షుడు: నగరంలోని బ్రాహ్మణులు నేరుగా సంఘ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకున్న వెంటనే బ్రాహ్మణ లెటర్ ప్యాడ్‌పై సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సర్టిఫికెట్ ఆధారంగా మీ-సేవా బ్రాహ్మణ సర్టిఫికెట్‌ను అందజేస్తుంది. వివరాలకు జిల్లా కేంద్రంలోని సంఘాన్ని సంప్రదించి పొందవచ్చు.

ఆంధ్రజ్యోతి: వ్యాపారి నిమిత్తం ఏమైనా దరఖాస్తులు వచ్చాయా ?

అధ్యక్షుడు: బ్రాహ్మణులు వ్యాపారం చేసుకోడానికి రాష్ట్రస్థాయిలో మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదు. మార్గదర్శకాలు రాగానే దరఖాస్తుల స్వీకరిస్తాం.

-నిజామాబాద్ కల్చరల్

మార్వాడి పారిక్ సమాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ కల్చరల్ : మార్వాడి పారిక్ సమాజ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజారాంవ్యాస్, ఉపాధ్యక్షుడిగా బాలముకుంద్‌తివారి, కార్యదర్శిగా దామోదర్‌జోషి, సంయుక్త కార్యదర్శిగా పవన్ వ్యాస్, కోశాధికారిగా శ్యాంసుంధర్ తివారిలు ఎన్నికయ్యారు. ఈ కమిటితో పాటు యువ విభాగం సంచాలక్‌గా కిషోర్‌కుమార్ తివారి, అధ్యక్షుడు దినేష్ తివారి, ఉపాధ్య క్షుడు రోషన్‌లాల్‌బోరా, ప్రధాన కార్యదర్శిగా పవన్ పారిక్, సంయుక్త కార్యదర్శిగా మహేశ్ పారిక్, కోశాధికారిగా శ్యాంవ్యాస్‌లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.

10 నుంచి సుదర్శన మహాయజ్ఞం

నిజామాబాద్ కల్చరల్ : లోక కల్యాణార్థం చక్రం గుడిలో కొలువైఉన్న లక్ష్మీవేంకటేశ్వర స్వామికి శ్రావణ మాసం పురస్కరించుకుని ఆగస్టు 10 నుంచి సుదర్శన మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కందాళై నరసింహమూర్తి తెలిపారు. 10వ తేదీన అంకురార్పణంతో సుదర్శన మహాయజ్ఞం ప్రారంభమవుతుందన్నారు. 11నఉదయం 9 గంటలకు అగ్ని ప్రతిష్ఠ సుదర్శన మహాయజ్ఞం నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు సుదర్శన యజ్ఞం, సాయంత్రం 6గంటల నుంచి 8.30 గంటల వరకు హావనం జరుగుతుందన్నారు. 31న సుదర్శన మహాయజ్ఞ పూర్ణాహుతి, 1 నుంచి 4వ తేదీ వరకు స్వామి వారికి పవిత్రోత్సవాలు, 3వ తేదీన సహస్రకలాశాభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమస్యల వలయంలో పాటిగల్లీ కాలనీ

జర దేఖో!!





అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ

- కనీస సౌకర్యాలు కరువు
- గుంతలమయమైన రోడ్లు..
- అస్తవ్యస్తంగా మురికి కాలువలు
- పనిచేయని చేతి పంపులు
- పట్టించుకోని అధికారులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...



కాలనీలో ఎప్పుడో నిర్మించిన మురికి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరికి ప్రతిపాదనలు చేయిస్తాను. యూజీడీ పనులు పూర్తవగానే రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు అధికారులు తయారు చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

- సూదం లక్ష్మీ, 7వ డివిజన్ కార్పొరేటర్

ఇందూరు: నగరంలో గల పాటిగల్లీ కాలనీలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. పాలకులు, అధికారుల ఉదాసీన వైఖరితో మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోక కనీస వసతులు కరువయ్యాయి. దీంతో సదరు కాలనీల ప్ర జలు ప్రతినిత్యం సమస్యలతోనే సహవాసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. నగరంలోని పులాంగ్ కూడలి పక్కనగల పాటిగల్లి కాలనీలో సిమెంట్ రోడ్లు భూగర్భ మురికి కాలువల నిర్మాణం పేర తవ్విపడేశారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గుంతలు సరిగా పూడ్చలేదు. దీంతో కాలనీలో రోడ్లన్నీ మట్టిరోడ్లుగా మారి దుమ్ము దూళితో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో యూజీడీ పనుల కోసం నడి రో డ్డు మధ్యలో తవ్వకాలు చేపట్టిన ప్పటికీ గుంతల సరిగా పూడ్చకపోవడంతో రోడ్లు గుంత లమయంగా దర్శనమిస్తున్నాయి. కాలనీలో ఇళ్ల పక్కన ఉన్న డ్రైనేజీ దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో ధ్వంసమైపోయాయి. దీంతో మురుగునీరు పారక దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీలో కొత్తగా చేతి పంపులు బిగించకపోయినా ఉన్న వాటినైనా కనీసం మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

‘మేరు కులస్తులకు కుట్టు పనులను అప్పజెప్పాలి’

పెద్దబజార్: మేరు కులస్తులకే ప్రభుత్వం కుట్టు పనులను అప్పచెప్పాలని జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పొల్కం గంగాకిషన్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారిని ప్రోత్సహించి మేరు కుల వృత్తిదారులకు ప్రభుత్వ రంగ దుస్తులను రాష్ట్ర మంత్రివర్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి చొరవతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని ద్వారా సమావేశం ఏర్పాటు చేసి మేరుకులస్తులకు ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల యూనిఫాంలను కుట్టేందుకే మేరు కులస్తులకే ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాజీవ్ విద్యామిషన్ ద్వారా సరఫరా చేసే యూనిఫాంలను కూడా మేరు కులస్తులకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, స్కూల్ యూనిఫాంలను మేరు కులస్తులకు ఇప్పించేందుకు చొరవ చూపిన మంత్రి ఎమ్మెల్సీ వీజీగౌడ్, జిల్లా కలెక్టర్ యోగితారాణా, జేసీ రవీందర్‌రెడ్డి, బీసీ సంక్షేమ అధికారిని వి మలా దే విలకు జిల్లా మేరు సంఘం తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చంద్రకాంత్, భాస్కర్, దీకొండ నర్సయ్య, సుదర్శన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

‘విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి’

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు



నిజామాబాద్ అర్బన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కె.రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఎలాంటి సదుపాయాలు లేకున్నా అద్దె భవనాల్లో ఒకేరోజు 100 గురుకులాలు ఏర్పాటు చేసిందని దీంతో ఒకేగదిలో పాఠాలు వింటూ అద్దెగదిలో ఉంటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. నగర సంఘటన కార్యదర్శి జి.పండరి, నగర కార్యదర్శి రంజిత్, నాయ కులు ప్రవీణ్, సాయి, పవన్, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

‘సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి.. కాపాడాలి’



మొక్క నాటి, నీరు పోస్తున్న ఎమ్మెల్యే, మేయర్ తదితరులు

ఇందూరు : సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించినట్లయితే సీఎం కేసీఆర్ ఆశించిన హరిత తెలంగాణ సాకారం అవుతుందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. మంగళవారం నగరంలోని 16,17వ డివిజన్‌లలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. 16వడివిజన్ సాయిప్రియ నగర్‌లో షిర్డి సాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన హరితహారం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మేయర్ ఆకుల సుజాత, కాలనీలోని మహిళ సంఘ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. అదే విధంగా 17 డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సిర్ప సువర్ణ రాజు ఆధ్వ ర్యంలో జరిగిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే నగర మేయర్‌లు పాల్గొని శిశు మందిర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభి వృద్ధి దిశగా బంగారు తెలంగాణ సాధించుకోవడంతో పాటు హరిత తెలంగాణ నిర్మించుకుందామ ని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్, డిప్యూటీ ఈఈ రషీద్, కార్పొరేటర్‌లు మురళీ, సిర్ప సువర్ణ రాజు, పంచరెడ్డి నర్సుబాయి, సాయిరాం, దారం సాయిలు, చంద్రకళ, టీ ఆర్ఎస్ నాయకులు రాజేష్, పంచరెడ్డి సూరి, సుజీత్‌సింగ్ ఠాకూర్, బొబ్బిలి మురళీ, రంగు సితారాం, సత్యప్రకాష్, యెండల ప్రసాద్, షిర్డిసాయి మహిళ సంఘం ప్రతినిధులు వాణి, రేవతి, నిర్మల, సరోజిని, పాల్గొన్నారు.

‘బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి’



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్ అర్బన్: ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థులు బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, నగర మేయర్ ఆకుల సుజాత, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో టీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విద్యాసదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ పాలనలో విద్యారంగానికి అధిక నిధులు మంజూరయ్యాయని, విద్యార్థులంతా టీఆర్ఎస్వీలో చేరాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, గెల్లు శ్రీనివాస్‌లను ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు స్వామియాదవ్, శ్రీకుమార్, ఎజాజ్, వినిత్, సుష్మిత్, నరేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.